Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699

# రాజధాని వార్తలు

# RAJADHANI VARTALU

ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్ధతి కానే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu@gmail.com
94406 62699

అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue) : 199 పేజీలు (Pages) : 8 వెల : రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)

మంగళవారం, 17 - 3 - 2026

94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com NI No.: APTEL/2019/77985 Postal regd: GTR/114/2025-27 స్థాపితం : 2015

# రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధితోనే అమరజీవికి నిజమైన నివాళి

**- శ్రీరాములు త్యాగాన్ని నిరంతరం గుర్తుంచుకునేలా స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్ - శ్రీరాములు త్యాగంతో రాష్ట్రం... రైతుల త్యాగంతో రాజధాని - వైశ్యులను వేర్వేరు పేర్లతో కాకుండా... ఆర్యవైశ్యులుగా పరిగణించేలా జీవో తెస్తాం - ఇబ్బందుల్లేకుండా వ్యాపారాలు చేసుకునేలా ఆర్యవైశ్యులకు సహకరిస్తున్నాం - పొట్టి శ్రీరాములు భారీ కాంస్య విగ్రహావిష్కరణ సభలో ముఖ్యమంత్రి - అమరావతిలో తొలి భారీ శిల్పంగా అమరజీవి విగ్రహం - రికార్డు స్థాయిలో పొట్టి శ్రీరాములు మెమోరియల్ పార్క్ మొదటి దశ పనులు**










**అమరావతి, (రాజధాని వార్తలు):** రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకోగలిగినప్పుడే అమరజీవి పొట్టి శ్రీరాములుకు నిజమైన నివాళి అర్పించినట్టు అవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పొట్టి శ్రీరాములు స్ఫూర్తిని నిరంతరం గుర్తుపెట్టుకుని రాష్ట్రాభివృద్ధి కోసం పని చేయాలని సూచించారు. దీనికి అనుగుణంగానే అమరావతిలో 58 అడుగుల పొట్టి శ్రీరాములు భారీ కాంస్య విగ్రహం ఏర్పాటైందని.. అమరజీవి త్యాగానికి గుర్తుగా ఆయన విగ్రహానికి స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్ పేరు సముచితమని సీఎం అభిప్రాయపడ్డారు. సోమవారం అమరావతిలోని శాఖమూరు పార్కులో పొట్టి శ్రీరాములు 58 అడుగుల భారీ కాంస్య విగ్రహాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా ఈ భారీ విగ్రహావిష్కరణ కార్యక్రమం జరిగింది. పొట్టి శ్రీరాములు 58 రోజుల నిరాహార దీక్షకు గుర్తుగా 58 అడుగుల కాంస్య విగ్రహాన్ని అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ ఏర్పాటు చేసింది. అమరావతిలో తొలి భారీ శిల్పంగా పొట్టి శ్రీరాములు విగ్రహం నిలుస్తుంది. శాఖమూరు పార్కులోని 6.80 ఎకరాల్లో అమరజీవి కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. 6 నెలల రికార్డు కాలంలోనే ప్రాజెక్ట్ మొదటి దశ పనులను ట్రస్ట్ పూర్తి చేసింది. ఈ భారీ విగ్రహానికి 26 టన్నుల కాంస్యం, 42 టన్నుల ఐరన్ స్ట్రక్చర్ వినియోగించారు. రెండో దశలో మ్యూజియం, ఆడిటోరియం, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ల నిర్మాణాన్ని చేపట్టనున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ...స్ఫూర్తికి మారు పేరు పొట్టి శ్రీరాములు. ఆయన ఒక కులానికి చెందిన వ్యక్తి కాదు.. అందరివాడు. 58 రోజుల నిరాహారదీక్షకు చిహ్నంగా 58 అడుగుల విగ్రహం ఏర్పాటు చేశారు. పొట్టి శ్రీరాములు భారీ విగ్రహానికి స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్ అని పేరు పెట్టారు. స్టాట్యూ ఆఫ్ లిబర్టీ ఉంది.. స్టాట్యూ ఆఫ్ యూనిటీ ఉంది... ఇప్పుడు ఏపీలో స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్ ఉంది. పొట్టి శ్రీరాములు మెమోరియల్ పార్కును ఆరు నెలల్లో మొదటి దశ పనులు పూర్తి చేశారు. పొట్టి శ్రీరాములు త్యాగాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి... ఆయన్ను స్ఫూర్తిగా తీసుకోవాలి. తెలుగువారికి గుర్తింపు కూడా లేని రోజుల్లో తెలుగు వారి సత్తా చాటిన వ్యక్తి పొట్టి శ్రీరాములు. మహాత్మా గాంధీ అహింసా సిద్ధాంతంలో స్వాతంత్ర్యం తెచ్చారు... పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ చేసి రాష్ట్రాన్ని సాధించి పెట్టారు. ప్రాణాలను లెక్క చేయకుండా తెలుగు వారికి రాష్ట్రం కోసం పోరాడారు. పొట్టి శ్రీరాములు త్యాగం తర్వాత భాషా ప్రయుక్త రాష్ట్రాలకు కేంద్రం నాంది పలికింది. ఐదు దశాబ్దాల్లో అనునిత్యం అనేక విషయాల్లో పొట్టి శ్రీరాములు పోరాడారు. భార్య పిల్లలు చనిపోయిన తర్వాత ఆ బాధను దిగమింగి దేశ కోసం పోరాడారు. దళితుల ఆలయ ప్రవేశం కోసం పోరాడారు.. 29 రోజుల నిరాహార దీక్ష చేశారు. కనీసం నీళ్లు కూడా తాగకుండా 58 రోజుల దీక్ష చేపట్టి ప్రాణ త్యాగం చేశారు. పొట్టి శ్రీరాములు చేసిన త్యాగాన్ని తెలుగు జాతి గుర్తు పెట్టుకోవాలి అని సీఎం చెప్పారు.

**తెలుగు జాతికి నిత్యం సమస్యలే...**

"తొలుత మదరాసు ఏలుబడిలో ఉన్న తెలుగు ప్రజలు.. పొట్టి శ్రీరాములు పోరాటంతో ఆంధ్ర రాజధాని కర్నూలుగా రాష్ట్రాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్ రాజధాని హైదరాబాద్‌గా ఏర్పాటు చేసుకుని తెలుగు జాతి మనుగడ సాగించింది. ఆ తర్వాత అమరావతి రాజధానిగా నవ్యాంధ్ర రాష్ట్రం ఏర్పడింది. పొట్టి శ్రీరాములు వంటి వారి త్యాగాలను నిరంతరం గుర్తు పెట్టుకోవాలి... రాష్ట్రాభివృద్ధికి కృషి చేయాలి. అమరజీవి త్యాగ ఫలితంగా రాష్ట్రం వచ్చింది.. ఆయన స్ఫూర్తిని రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందాం. ప్రపంచ వ్యాప్తంగా తెలుగు వారికి గుర్తింపు తెచ్చిన వ్యక్తి ఎన్టీఆర్. సమస్యలు వచ్చినా... ఇబ్బందులు వచ్చినా ప్రజలంతా సమిష్టిగా పని చేయాలి. తెలుగు జాతి గతంలోనూ... ఇప్పుడూ అనేక సమస్యలు ఎదుర్కొంటోంది. 2019-24 మధ్య కాలంలో రాజధాని మూడు ముక్కలాటగా మారింది. మూడు రాజధానులన్నారు... అసలు రాజధానే లేని పరిస్థితి తెచ్చారు. ఇప్పుడు ప్రజా రాజధానిగా అమరావతి అభివృద్ధి చెందుతోంది. తెలుగు జాతి వివిధ సమయాల్లో విడిపోయి ఉంది.. వివిధ సందర్భాల్లో కలిసి ఉంది. అందరికీ న్యాయం చేయగలినప్పుడే పొట్టి శ్రీరాములుకు నిజమైన నివాళి. ఇది జరిగినప్పుడే పొట్టి శ్రీరాముల త్యాగానికి సార్థకత చేకూరుతుంది"అని సీఎం చంద్రబాబు చెప్పారు.

**రాజధానిని మూడు ముక్కలాట చేశారు...**

"తెలుగు జాతికి రెండు రాష్ట్రాలు ఉన్నాయి. రాజధానితో గత పాలకులు ఆటలాడారు... బాధేస్తోంది. అమరావతిని శ్మాసనం అన్నారు.. ఎడారి అన్నారు.. ఇక్కడ రాజధాని ఉండకూడదన్నారు. పొట్టి శ్రీరాముల త్యాగాన్ని ముందుగా ఎవ్వరూ గుర్తించని విధంగానే... ఇక్కడి రైతుల త్యాగాన్ని కూడా గత ప్రభుత్వం పట్టించుకోలేదు. రైతుల త్యాగం ఓ స్ఫూర్తి.. చరిత్ర. 2019-24 మధ్య కాలంలో రాజధాని రైతుల పోరాటం ఓ చరిత్ర. రాజధాని నిర్మాణానికి డబ్బులు లేనప్పుడు ల్యాండ్ పూలింగ్ విధానం ద్వారా రాజధాని ఏర్పాటు ప్రారంభించాం. ప్రజలను భాగస్వాములను చేసి రాజధాని నిర్మాణం మొదలు పెట్టాం. రాష్ట్ర పునర్ నిర్మాణం కోసం టీడీపీ-జనసేన-బీజేపీ కూటమిగా ఏర్పడ్డాయి. 21 నెలల పాటు మంచి ఫలితాలు సాధించేలా పాలన చేస్తున్నాం. సంక్షేమ-అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నాం. పోలవరం ఆంధ్రప్రదేశ్ జీవనాడి... ఇలాంటి ప్రాజెక్టును విధ్వంసం చేశారు. పోలవరం నిర్మాణం వేగంగా సాగుతోంది... పుష్కరాలకంటే ముందు పోలవరాన్ని జాతికి అంకితం చేస్తాం. ప్రతి ఒక్కరికీ ఇల్లు ఉండడమే కాదు...రాష్ట్రానికి రాజధాని కూడా ఉండాలి. నా రాజధాని అమరావతి అని గర్వంగా చెప్పుకునేలా రాజధానిని తీర్చిదిద్దుతాం. మూడేళ్లల్లో అమరావతి ఎలా అభివృద్ధి చేస్తామో మీరే చూస్తారు. రాజధాని అమరావతిపై కొందరు కావాలని తప్పుడు ప్రచారం చేస్తున్నారు.. పబ్బం గడుపుకునే ప్రయత్నం చేస్తున్నారు. రాష్ట్రాభివృద్ధికి కేంద్ర బిందువుగా రాజధాని అభివృద్ధి ఉంటుంది"అని ముఖ్యమంత్రి వివరించారు.

**ఆర్యవైశ్యులకు అండగా కూటమి ప్రభుత్వం...**


"ఈ ప్రభుత్వం అందరి ప్రభుత్వం... ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తాం. గడచిన ప్రభుత్వంలో ఆర్యవైశ్యులు వ్యాపారాలు చేసుకునేందుకు భయపడే పరిస్థితి ఉండేది. ఇప్పుడు ఎలాంటి భయాందోళనలు లేకుండా వ్యాపారాలు చేసుకునే పరిస్థితి వచ్చింది. సంపాదించిన సొత్తులో కొంత భాగం దాన ధర్మాలకు ఖర్చు చేసే ఏకైక వర్గం ఆర్యవైశ్యులు. పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని కూడా ఆర్యవైశ్యులు అదే సంకల్పంతో పూర్తి చేశారు. వాసవీ కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినాన్ని అధికారికంగా చేపడుతున్నాం. వాసవీ మాత పుట్టిన ప్రాంతం పెనుగొండను వాసవీ పెనుగొండగా మార్చాం. ఆర్యవైశ్యుల సెంటిమెంట్ గౌరవించాం. ఇంటింటికీ నీళ్లిచ్చే జల జీవన్ మిషన్ పథకానికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ 'అమరజీవి జలధార' అని పేరు పెట్టారు. నీరు తాగే ప్రతి ఒక్కరూ అమరజీవిని స్మరించుకునేలా పవన్ కళ్యాణ్ చొరవ చూపారు. వైశ్యులను వేర్వేరు పేర్లతో కాకుండా... అందర్నీ ఆర్యవైశ్యులు అని పరిగణించేలా జీవో తెస్తాం. అభివృద్ధి-సంక్షేమం సమతూకంతో సుపరిపాలన సాగిస్తాం. హెల్తీ-వెల్తీ-హ్యాపీ సొసైటీని ఏర్పాటు చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నాం. ప్రజలందరి జీవన ప్రమాణాలు మెరుగుపడాలి. యుద్ధ ప్రభావంతో రాష్ట్రంలో వివిధ ఉత్పత్తుల మార్కెటింగ్‌కు ఇబ్బందులు వస్తున్నాయి. యుద్ధ ప్రభావం దేశం మీద పడకుండా ప్రధాని మోదీ చర్యలు తీసుకుంటున్నారు. యుద్ధం ప్రభావం ఉందని కుంగిపోవాల్సిన అవసరం లేదు. కష్టకాలంలో సమిష్టిగా పని చేయాలి... అభివృద్ధి ఆగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. వికసిత్ భారత్ లక్ష్యంతో ప్రధాని మోదీ పని చేస్తున్నారు...దేశంలో ఆంధ్రప్రదేశ్ నెంబర్-1 చేసేలా మనం పని చేయాలి"అని సీఎం చంద్రబాబు సూచించారు. ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రులు నారా లోకేష్, కందుల దుర్గేష్, నాదెండ్ల మనోహర్, టీజీ భరత్, సవిత సహా పలువురు ప్రజా ప్రతినిధులు, బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ పాల్గొన్నారు. అమరజీవి భారీ విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం కాంస్య విగ్రహానికి నివాళులర్పించారు. విగ్రహావిష్కరణ సభలో అమరావతి అభివృద్ధి, అమరజీవి పొట్టి శ్రీరాములు స్ఫూర్తితో చేపట్టబోయే కార్యక్రమాలపై ఏవీ ప్రదర్శించారు. తపాలా శాఖ రూపొందించిన పొట్టి శ్రీరాములు పోస్టల్ కవర్‌ను ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు కుటుంబ సభ్యులను సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వేదికపై సన్మానించారు.

# అమరావతిలో హజ్ హౌస్ నిర్మిస్తాం

**- వక్ఫ్ ఆస్తులను కూటమి ప్రభుత్వం కాపాడుతోంది - ఇమామ్, మౌజన్‌ల గౌరవవేతన బకాయిలు రూ.45 కోట్లు వెంటనే విడుదల చేస్తాం - 21 నెలల్లో ముస్లింలకు అనేక సంక్షేమ పథకాలు - విజయవాడ ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**











**అమరావతి, (రాజధాని వార్తలు):** ఇమామ్, మౌజన్‌లకు ఇచ్చే గౌరవ వేతన బకాయిలు రూ.45 కోట్లు వెంటనే విడుదల చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. అమరావతిలో నూతనంగా హజ్ హౌస్ నిర్మిస్తామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముస్లింలకు 21 నెలల్లో అనేక సంక్షేమ పథకాలు అందించిందని వివరించారు. విజయవాడలోని ఏ ప్లస్ కన్వెన్షన్‌లో ప్రభుత్వం తరపున ఇచ్చిన ఇఫ్తార్ విందులో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రార్థనల్లో పాల్గొన్నారు. ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."కడపలో అసంపూర్తిగా ఉన్న హజ్ హౌస్‌ను త్వరలో అందుబాటులోకి తీసుకొస్తాం. పవిత్ర రంజాన్ మాసంలో కఠోర ఉపవాస దీక్ష చేసిన ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇస్తున్నాం. అన్ని జిల్లాల్లోనూ, నియోజకవర్గాల్లోనూ ప్రభుత్వం తరపున ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశాం. రంజాన్ పండుగను పురస్కరించుకుని పేదలకు దానం చేస్తే సంతోషంగా ఉంటారని మహ్మద్ ప్రవక్త బోధించారు. పేదలకు సాయం చేయడమే ఖురాన్ ప్రవచించిన సూక్తి. ముస్లింలను ఆర్థికంగా, రాజకీయంగా అభివృ ద్ధిలోకి తేవటమే లక్ష్యంగా పని చేస్తున్నాం. ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ముస్లింలలో 4.38 లక్షల మందికి ఇస్తూ ఏడాదికి రూ.3,511 కోట్లు ఖర్చు చేస్తున్నాం. 4.5 లక్షల మంది ముస్లిం విద్యార్థులకు తల్లికి వందనం ఇస్తున్నాం. పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్పులు 19,215 మందికి రూ.264 కోట్లు విడుదల చేశాం. దీపం-2.0 పథకం కింద 6.20 లక్షల కుటుంబాలకు రూ.158 కోట్లతో సిలిండర్లకు ఖర్చు చేస్తున్నాం. ఇమామ్‌లకు రూ.5 వేలు, మౌజన్లకు రూ.10 వేల చొప్పున గౌరవ వేతనంగా రూ.180 కోట్లు అందించాం. మరో రూ.45 కోట్ల బకాయిలు కూడా వెంటనే విడుదల చేయాలని అధికారులను ఆదేశించాను." అని ముఖ్యమంత్రి ప్రకటించారు.

**ముస్లింల మనోభావాలను కూటమి ప్రభుత్వం గౌరవిస్తుంది**

"అర్హత కలిగిన ఇమామ్‌లను ప్రభుత్వ ఖాజీలుగా నియమిస్తున్నాం. వివాహ లైసెన్స్ గడువు 3 ఏళ్ల నుంచి 10 ఏళ్లకు పెంచాం. 347 మంది ముస్లింలు విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ నుంచి హజ్ యాత్రకు వెళ్లేలా ఏర్పాటు చేస్తున్నాం. 33,275 మందికి ఆర్థిక చేయూత కింద రూ.193 కోట్లు ఇచ్చాం. యువతకు నైపుణ్యాలు అందించి మెరుగైన ఉపాధి ఉద్యోగాలు దక్కేలా చేస్తున్నాం. గత పాలకులు జీవో 47 ద్వారా వక్ఫ్ బోర్డును వివాదాల్లోకి నెట్టారు. ఆ జీవోను రద్దు చేసి వక్ఫ్ బోర్డును పునర్వ్యవస్థీకరణ చేశాం. 1500 వక్ఫ్ ఆస్తులను సర్వే చేశాం. వక్ఫ్ ఆస్తులను కాపాడుతున్నాం.

నూర్ బాషా ఫెడరేషన్ పేరును దూదేకుల ముస్లిం ఫైనాన్స్ కార్పోరేషనుగా మార్పు చేసి రూ.100 కోట్లు కేటాయించాం. గత బడ్జెట్లో మైనారిటీలకు రూ.5,434 కోట్లు కేటాయిస్తే...ఈసారి రూ.6,090 కోట్లు కేటాయించాం. ఉర్దూ అకాడమీకి గత పాలకులు రూ.1 లక్ష మాత్రమే ఇచ్చింది. కూటమి ప్రభుత్వంలో రూ.7 కోట్లు మంజూరు చేశాం. అబ్దుల్ హక్ అవార్డు కింద రూ.1 లక్ష నుంచి రూ.1.25 లక్షలు ప్రోత్సాహకాలు ఇస్తున్నాం. ఉర్దూ ఘర్, షాధీ ఖానాల నిర్మాణానికి రూ.2.85 కోట్లు కేటాయించాం. ముస్లిం జీవన ప్రమాణాలు పెంచేలా చేస్తున్నాం. అన్ని మతాలను గౌరవిస్తా... అందరివాడిలా ఉంటా. పేదలను ఆదుకునేందుకు పీ4 తీసుకొచ్చాం. ఎక్కడ పేదవాడు ఉంటే అక్కడ నేను ఉంటా' అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ విందులో మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూఖ్, ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యేలు నజీర్, బోండా ఉమ, గద్దె రామ్మోహన్, పలువురు ప్రజా ప్రతినిధులు, ముస్లిం మైనార్టీ నేతలు పాల్గొన్నారు.



# 2028 అక్టోబర్ నాటికి అన్ని టవర్ల నిర్మాణం పూర్తి చేస్తాం : మంత్రి నారాయణ

**- రాజధానిలో హెచ్ఓడి టవర్ల నిర్మాణంలో కీలక ఘట్టం - టవర్ -1 కు మొదటి స్టీల్ డయాగ్రిడ్‌ను అమర్చే పనులను ప్రారంభించిన మంత్రి నారాయణ - డయాగ్రిడ్ విధానంలో ఐదు ఐకానిక్ భవనాలు నిర్మిస్తున్న ప్రభుత్వం : మంత్రి నారాయణ**





**అమరావతి, (రాజధాని వార్తలు):** అమరావతిలో జీఏడీ, హెచ్ ఓడీ లకు మొత్తం 5 టవర్లు డయాగ్రిడ్ టెక్నాలజీతో నిర్మిస్తున్నాం. జీఏడీ టవర్ మొత్తం 47 అంతస్తులతో మిగిలిన టవర్లు 40 అంతస్తులతో నిర్మిస్తున్నాం. మొత్తం 53 లక్షల చదరపు అడుగుల బిల్టప్ ఏరియాతో 5 టవర్లు నిర్మాణం చేస్తున్నాం. అధికార యంత్రాంగం మొత్తం ఒకేచోట ఉండేలా టవర్ల నిర్మాణం ప్లాన్ చేసాం. ప్రజలకు ఏ అవసరం ఉన్నా ఒకేచోట అన్ని కార్యాలయాలు ఉండేలా డిజైన్ చేశాం. 2028 అక్టోబర్ నాటికి అన్ని టవర్ల నిర్మాణం పూర్తి చేస్తాం. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల క్వార్టర్ల నిర్మాణం దాదాపు పూర్తి కావచ్చింది. ట్రంక్ రోడ్లు, లేఅవుట్ రోడ్లతో పాటు ప్రయివేట్ సంస్థల నిర్మాణాలు ప్రారంభం అయ్యాయి. రైతులకు మాట ఇచ్చిన విధంగా అమరావతి రాజధాని నిర్మిస్తాం.

# మార్చి 17, 18 తేదీల్లో ఆంధ్రప్రదేశ్ లైఫ్ ఫర్ నేచర్ రెండు రోజుల సదస్సు

**- "ఆంధ్ర ప్రదేశ్ లైఫ్ ఫర్ నేచర్" రెండు రోజుల సదస్సు మార్చి 17, 18 తేదీల్లో హోటల్ హయత్" - సి.ఆర్. మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేశ్ కుమార్**

**విజయవాడ, (రాజధాని వార్తలు):** "ఆంధ్రప్రదేశ్ లైఫ్ ఫర్ నేచర్" రెండు రోజుల సదస్సును స్థానిక రామవరప్పాడు రింగ్ రోడ్డు సమీపంలోని "హోటల్ హయత్"లో నిర్వహిస్తున్నట్లు సి.ఆర్. మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేశ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. The Habitat Trust మరియు CMS VATAVARAN (New Delhi) సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ సదస్సుకు నాలెడ్జి పార్ట్నర్ గా సి.ఆర్. మీడియా అకాడమీ వ్యవహరిస్తోందని ఆయన తెలిపారు. ఈ నెల (మార్చి) 17, 18వ తేదీల్లో ఈ సదస్సుని నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. పూర్తి వివరాలు తెలిపేందుకు ఈ నెల 16వ తేదీ (సోమవారం)న మధ్యాహ్నం 3 గంటలకు పాత్రికేయులు సమావేసం ఏర్పాటు చేయడం జరిగిందని, ఆయన తెలిపారు. మీడియా సమావేశంలో డా.వాసంతిరావు, డైరక్టర్ జనరల్ సెంటర్ ఫర్ మీడియా స్టడీస్, న్యూ ఢిల్లీ, రుషికేశ్ చవాన్, డైరక్టర్, ది హేబిటేట్ న్యూ ఢిల్లీ, లతో పాటు తాము పాల్గొంటామని ఆయన పేర్కొన్నారు. మీడియా సమావేశం వివరాలు : తేదీ: 16 మార్చి, 2026 (సోమవారం), సమయం: మ. 3 గం.లకు, వేదిక: Veer Hall, "హోటల్ హ్యాయత్", విజయవాడ. అనంతరం "హై టీ"

# సజావుగా పదో తరగతి పరీక్షలు

**- పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ డా.జి.లక్ష్మీశ**



**విజయవాడ, (రాజధాని వార్తలు):** జిల్లాలో పదో తరగతి తొలిరోజు పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ముగిశాయి. విద్యార్థులకు ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా చేసిన ఏర్పాట్లు ఆహ్లాదకర వాతావరణంలో పరీక్ష రాసేందుకు దోహదం చేశాయి. జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ గవర్నర్‌పేట సీవీఆర్ మునిసిపల్ కార్పొరేషన్ హైస్కూల్ పరీక్షా కేంద్రాన్ని డీఈవో ఎల్.చంద్రకళతో కలిసి తనిఖీ చేశారు. సీటింగ్ అరేంజ్‌మెంట్, తాగునీరు, విద్యుత్, ఫ్యాన్లు, వైద్య శిబిరం వంటి సౌకర్యాలను పరిశీలించారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి లోపాలు ఉండకూడదని అధికారులకు స్పష్టం చేశారు. అనంతరం కలెక్టర్ లక్ష్మీశ మీడియాతో మాట్లాడుతూ మొత్తం 27,360 మంది విద్యార్థులకు 149 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా విద్యార్థులు సజావుగా పరీక్షలు రాసేందుకు సౌకర్యాలు కల్పించామన్నారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థులు హాల్ టిక్కెట్ చూపించి ఆర్‌టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం పొందేలా చూస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో అమలుచేసిన 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక ద్వారా ఈసారి పదో తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. డీఈవో ఎల్.చంద్రకళ మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలను అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి పరీక్షా కేంద్రంలో అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించామని చెప్పారు. పరీక్షలు సజావుగా జరిగేలా కేంద్రాల వద్ద ప్రత్యేక పర్యవేక్షణతో పాటు అవసరమైన భద్రతా ఏర్పాట్లు కూడా చేసినట్లు డీఈవో చంద్రకళ వెల్లడించారు.

# ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సౌజన్యంతో రంజాన్ తోఫా అందజేత

**- నెల్లూరు సిటీ, రూరల్ నియోజకవర్గాల మౌజన్, ఇమామ్‌లకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి - పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో అందించనున్న కానుక**





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సౌజన్యంతో విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రంజాన్ తోఫా కిట్లను కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పంపిణీ చేశారు. శనివారం మాగుంట లే అవుట్‌లోని విపిఆర్ నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నెల్లూరు సిటీ మరియు రూరల్ నియోజకవర్గాల పరిధిలోని మసీదులలో పనిచేస్తున్న ఇమామ్‌లు మరియు మౌజన్‌లు 'రంజాన్ తోఫా' అందుకున్నారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పార్లమెంట్ సమావేశాల దృష్ట్యా ఢిల్లీలో ఉన్నందున ఆయన తరపున ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ముస్లిం మత పెద్దలకు గౌరవపూర్వకంగా రంజాన్ తోఫా కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. పార్లమెంటు పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో రంజాన్ తోఫా కిట్లు అందిస్తారని చెప్పారు. పండుగను సుఖసంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

ముస్లిం సోదరులను గౌరవించి తోఫా అందజేసి నందుకు ఇమామ్‌లు, మౌజన్‌లు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతమ్మకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరం మరియు రూరల్ నియోజకవర్గాల పరిధిలోని వివిధ మసీదుల ప్రతినిధులు పాల్గొన్నారు.

# బాలికల ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ

**- విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన ఎమ్మెల్యే ఆనందరావు - విద్యార్థులకు నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం**





**అమలాపురం, (రాజధాని వార్తలు):** అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం పట్టణ పరిధిలోని నల్లవంతెన వద్ద ఉన్న ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థులతో కలిసి ఆయన భోజనం చేసి భోజనం నాణ్యతను పరిశీలించారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థను గాడిలో పెట్టి, ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయికి తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారన్నారు. విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నారని పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందేలా కఠిన చర్యలు తీసుకుంటున్నారన్నారు. లోకేష్ నేతృత్వంలో ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందుతున్నాయని విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనంలో మెనూ పాటిస్తూ పరిశుభ్రమైన వాతావరణంలో వండి వడ్డించాలన్నారు. విద్యార్థులే రేపటి భావిభారత పౌరులని వారికి ఇబ్బంది కలిగిస్తే చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే ఆనందరావు అధికారులను హెచ్చరించారు. అనంతరం విద్యార్థులతో కొంతసేపు గడిపి ఏవిధంగా చదువుతున్నారు విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, ఆముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దొంగతనం కేసులో ఇద్దరు దొంగలు అరెస్ట్

**- భారీగా బంగారం, వెండి ఆభరణాలు స్వాధీనం**








**అమలాపురం, (రాజధాని వార్తలు):** అంబేద్కర్ కోనసీమ జిల్లాలో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్ జిల్లా ఎస్పీని నేరస్తులను పోలీసులు అరెస్ట్ చేసి భారీగా బంగారం, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ రాహుల్ మీనా తెలిపారు. అమలాపురంలో శనివారం మీడియా సమావేశం ఏర్పాటు చేసి దొంగతనం కేసులకు సంబంధించి వివరాలను జిల్లా ఎస్పీ రాహుల్ మీనా వెల్లడించారు. రామచంద్రాపురం, మలికిపురం పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన రెండు దొంగతనం కేసులను పోలీసులు ఛేదించి ముద్దాయిల వద్ద నుండి సుమారు రూ.30.36 లక్షల విలువైన ఆభరణాలను రికవరీ చేసినట్లు ఎస్పీ తెలిపారు. రామచంద్రాపురం టౌన్ రైస్‌పేటలో గత నెల 24న జరిగిన దొంగతనం కేసులో పాత నేరస్థుడు ఖండవల్లి సీతారాముడు (48)ను రామచంద్రాపురం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద అరెస్ట్ చేసామని అతని వద్ద నుంచి 9.4 తులాల (109.604 గ్రాములు) బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నామన్నారు. అలాగే మలికిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసులో కట్టా అర్జున్ (26)ను అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి 106 గ్రాముల బంగారం, 618 గ్రాముల వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ కేసులో మరో ఇద్దరు నిందితులు మండేల నాగ భాస్కర్‌రావు, కర్రి రాము పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఈ కేసులను ఛేదించడంలో కీలక పాత్ర పోషించిన రామచంద్రాపురం, మలికిపురం పోలీస్ బృందాలను ఎస్పీ అభినందించారు. నేరస్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని, వరుస నేరాలకు పాల్పడుతున్న కట్టా అర్జున్‌పై పీడీ చట్టం ప్రయోగించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. ప్రజలు తమ ఇళ్ల భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# ఉపాధ్యాయులకు ప్రశిక్షణ తరగతులు



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** భారతీయ జనతా పార్టీ కేంద్ర, రాష్ట్ర అధిష్టానం పిలుపు మేరకు పండిట్ దీన్‌దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ -2026 కార్యక్రమమం శనివారం బిజెపి కార్యకర్తలు, నాయకుల ప్రశిక్షణ తరగతులు సామర్లకోట పట్టణలో పట్టణ అధ్యక్షులు పుప్పాల నాగ గోవిందు, జనరల్ సెక్రటరీ ఎం జానీ మోజెస్ ఆధ్వర్యంలో ప్రసన్నాంజనేయ స్వామి వారి ఆలయం వద్ద గల మట్టే ఆదినారాయణ, నాగమణి విటికర్ లంచ్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం యోగ శిక్షణతో ప్రారంభమై జిల్లా పార్టీ నుండి వచ్చిన శ్రీనివాస రాజు, యార్లగడ్డ రాంకుమార్, కొండలరావు, ఎనిమిరెడ్డి మాలకొండయ్య, సుంకవిల్లి బాపిరాజు, గోరకపూడి చిన్నయ్య దొరలచే, బిజెపి పార్టీ సిద్ధాంతాలు, చరిత్ర, కార్య విస్తరణ, కేంద్రం ప్రజలకు యిస్తున్న కేంద్ర పథకాల యొక్క వివరణ, గురించి కార్యకర్తలకు దిశ నిర్దేశం చేసారు. ఈ కార్యక్రమంలో సామర్లకోట పట్టణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి కొండంత అండ

**అమలాపురం, (రాజధాని వార్తలు):** అనారోగ్యం బారిన పడి వైద్య ఖర్చుల కోసం ఇబ్బంది పడుతున్న ప్రతి పేదవాడికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా కూటమి ప్రభుత్వం కొండంత అండగా నిలుస్తోందని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. అమలాపురం పట్టణ హౌసింగ్ బోర్డు కాలనీలోని పార్టీ క్యాంపు కార్యాలయం వద్ద నియోజకవర్గ పరిధిలోని 52 మంది లబ్ధిదారులకు రూ. 44 లక్షల 98 వేల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను శనివారం ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదల ఆరో గ్యం పట్ల మానవీయ దృక్పథంతో ఉన్నారని వైద్య ఖర్చుల భారంతో ఏ పేద కుటుంబం ఆర్థికంగా ఇబ్బంది పడకూడదనే లక్ష్యంతో సీఎం రిలీఫ్ ఫండ్ నిధుల విషయంలో ఆలస్యం చేయకుండా మంజూరు చేస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వం పేదల ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేసిందని కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులకు నిధులు మంజూరు చేసి బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తోందని తెలిపారు. పేదల కష్టాలు తెలిసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆపదలో ఉన్నవారికి భరోసా కల్పిస్తున్నారాన్నారు. కేవలం వైద్య సాయమే కాకుండా నియోజకవర్గ పరిధిలోని ప్రతి పేదవాడికి ప్రభుత్వ పథకాలు నేరుగా అందేలా నిరంతరం కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే ఆనందరావు స్పష్టం చేశారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రికి, ఎమ్మెల్యే ఆనందరావుకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, అల్లవరం మండల టిడిపి అధ్యక్షులు దెందు కూరి సత్యనారాయణరాజు, కూటమి నాయకులు, ప్రజాప్రతిని ధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జనసేన 13 వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఉదయగిరిలో ట్యాంక్ బండ్ వద్ద భారీ బోర్డు











**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గం ఉదయగిరి నందు నియోజకవర్గ జనసేన జూశీషి కొట్టే వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నియోజక వర్గం నందు జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉదయగిరి నియోజకవర్గంలో 8మండలాలలో ర్యాలీలు, కేక్ కట్ చేసి మంచినీటి చలివేంద్రం, పేదలకు వస్త్ర దానం, అన్నదానం, మజ్జిగ పంపిణీ లాంటి కార్యక్రమాలు చేశారు.

ప్రత్యేకంగా ఉదయగిరి ట్యాంక్ బండ్ వద్ద భారీ బోర్డుతో అందరికి శుభాకాంక్షలు తెలిపారు.

అలాగే పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజలకు తెలియజేస్తూ భవిష్యత్తులో పార్టీ నిర్మాణానికి ముందుటడుగుగా ప్రజలు సహకరించాలని, జనసేన పార్టీ ప్రజల చేత శభాష్ అనిపించుకునేలా జనసైనికులు పవన్ కళ్యాణ్ తీసుకున్న నిర్ణయాలను అమలు



పరుస్తున్న పథకాలను ప్రజలకు తెలియజేయాలని, అలాగే ఉద్యమి కార్యక్రమంలో విశేషంగా కృషి చేస్తున్న సాదక్‌లకు



అందుబాటులో ఉంటానని వారికి పార్టీ పరంగా తమ సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నియో



జకవర్గ జననాయకులు, జన సైనికులు, వీర మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అన్ని రకాల స్కూల్ గ్రాంట్‌లను విత్ డ్రా చేసుకొనుటకు మరొక అవకాశాన్ని కల్పించాలి : రిపబ్లిక్ టీచర్స్ అసోసియేషన్



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు జిల్లా రిపబ్లిక్ టీచర్స్ అసోసియేషన్ పక్షాన సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ని కలిసి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రిపబ్లిక్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు షేక్ ఖాజా రహమతుల్లా మాట్లాడుతూ జిల్లాలో ఉన్నటువంటి అన్ని మండలాలకు సంబంధించిన అన్ని రకాల స్కూల్ గ్రాండ్లను సంబంధిత మండల విద్యాశాఖ అధికారులకు ప్రధానోపాధ్యాయులకు కనీసం ఒక్కరోజు కూడా వ్యవధి ఇవ్వకుండా, సరైన ముందస్తు సమాచారం లేకుండే పాఠశాల నిధులను వెనక్కి తీసుకోవడం జరిగింది. ఈ విద్యా సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మెగా పిటిఎం కార్యక్రమాన్ని రెండుసార్లు నిర్వహించడం జరిగింది పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాఠశాలకు సంబంధించి ఆర్థికపరంగా ఎంతో ఖర్చు చేసినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రెండు విడతలుగా స్కూల్ గ్రాండ్ విడుదల చేయవలసి ఉన్న కేవలం ఒక విడత మాత్రమే విడుదల చేయడం జరిగింది. ఇటువంటి పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన అన్ని రకాల గ్రాండ్‌లను సర్వ శిక్ష అభియాన్ జిల్లా కార్యాలయం ద్వారా గాని రాష్ట్ర కార్యాలయం ద్వారా గాని ప్రధానోపాధ్యాయులకు కనీసం ఒక్కరోజు కూడా వ్యవధి ఇవ్వకుండా ఉదయం 10 గంటలకు వాట్సప్ మెసేజ్ పెట్టి సాయంత్రానికి అన్ని రకాల నిధులు వెనక్కి తీసుకోవడాన్ని రిపబ్లిక్ టీచర్స్ అసోసియేషన్ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నాము ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఈనెల 25వ తేదీ వరకు సమయం ఉంది. కావున కనీసం ఈ నెల 18వ తేదీ సాయంత్రం వరకు అన్ని రకాల స్కూల్ గ్రాండ్లను విత్ డ్రా చేసుకునే అవకాశాన్ని కల్పించే విధంగా రాష్ట్రస్థాయి అధికారులతో మాట్లాడి కృషి చేయాలని కోరడం జరిగింది.

# విద్యార్థుల ఆరోగ్యం, హాస్టల్ పరిశుభ్రతపై జాగ్రత్త వహించాలి

**నాయుడుపేట, (రాజధాని వార్తలు):** విద్యార్థుల ఆరోగ్యంపై, హాస్టల్ పరిశుభ్రతపై జాగ్రత్త వహించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు డాక్టర్ శ్రీపతి బాబు అన్నారు. శనివారం నాయు డుపేట మండలం, మేనకూరు గ్రామంలో ఉన్న ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ ఎస్సీ బాలుర వసతి గృహాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యంగా ఉండేలా చూసుకోవాలని, మెనూ తప్పకుండా పాటించాలని వార్డన్‌కు సూచించారు. విద్యార్థులు ఉండే హాస్టల్ గదులు పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. హాస్టల్ పరిసరాలను పరిశీలించి బాత్రూంలను శుభ్రంగా ఉంచాలని వార్డెన్‌ను ఆదేశించారు. సోమవారం నుంచి జరగబోవు 10వ తరగతి పరీక్షల్లో విద్యార్థులు పట్టుదలతో చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి



పేరు తీసుకు రావాలని కోరారు. కష్టపడి చదివితేనే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు చేరుకుం టామని, సంఘంలో గౌరవ ప్రతిష్టలు పెరుగుతాయని, తద్వారా తల్లిదండ్రులకు గౌరవం వస్తుందని విద్యార్థులకు చెప్పారు. తల్లిదండ్రులు తమ బిడ్డలు మంచి అలవాట్లు ఇంటి దగ్గర తెలియజేయాలన్నారు.

# అన్నదాతకు అండగా ఎన్డీయే కూటమి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు



**శ్రీకాళహస్తి, (రాజధాని వార్తలు):** భారత ప్రధాని నరేంద్ర మోదీ సహకారం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంకల్పం కలిసి రాష్ట్ర రైతాంగానికి మేలు చేసే విధంగా ఎన్డీయే ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపడుతున్న కూటమి ప్రభుత్వం అని తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నారు. అన్నదాతలకు అండగా నిలుస్తున్నదని తెలుగుదేశం పార్టీ నాయకులు కొనియా డారు. గత ఎన్నికలలో రైతులకు ఇచ్చిన హామీని అమలు చేస్తూ అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్' పథకంలో భాగంగా మూడో విడతగా అన్న దాతల ఖాతాలలో 6 వేల రూపాయలు జమతో రైతన్న కుటుంబాల్లో ఉగాది ఆనందం వెల్లివిరిసిందని, మూడో విడతగా 6 వేల రూపాయలు జమతో సంవత్సరానికి ఏడాదికి 20 వేల రూపాయలు ఆర్థిక సాయం పూర్తి చేసి కూటమి ప్రభుత్వం మాట నిలబెట్టుకోవడం ఆనందదాయకమని హర్షం వ్యక్తం చేస్తూ శ్రీకాళహస్తి పట్టణ పొలిమేరలో ఉన్న పంట పొలాల్లో నిల్చుని ప్రధాని, సియం, డిప్యూటీ సియం చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్' పథకం కింద 2025-26 సంవత్సరానికి రైతు సోదర, సోదరీమణులకు మొత్తంగా 8,985.41 కోట్ల రూపాయలు అందుతున్నాయన్నారు. ఇందులో రాష్ట్ర వాటాగా 6,560.18 కోట్ల రూపాయలు కేంద్ర వాటాగా 2,425.23 కోట్ల రూపాయలు అందుతున్నాయని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ కాలంలో రాష్ట్రం నుంచి ఏడాదికి కేవలం 7వేల 500 రూపాయలు మాత్రమే రైతులకు అందేదని, ప్రస్తుత ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ప్రభుత్వం .14 వేల రూపాయలు అందిస్తోందని, అంటే గతంతో పోలిస్తే రూ.6 వేల 500 రూపాయలు ఎక్కువ సాయం అందుతోందని తెలిపారు. రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని పలు సాగునీటి ప్రాజెక్టుల పనులు కూడా వేగవంతం అవుతున్నాయి. 2026 జూలై నాటికి వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారని, అలాగే పోలవరం ప్రాజెక్టును 2027లో జాతికి అంకితం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చేతల ప్రభుత్వం మాత్రమే కాకుండా, మంచి ప్రభుత్వంగా' కూడా ప్రజల మన్ననలు పొందుతోందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ రెడ్డివారి గురవారెడ్డి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శులు డా.జి.దశరథాచారి, గాలి చలపతి నాయుడు, వన్నెకుల క్షత్రియ సంక్షేమం, అభివృద్ధి కార్పొరే షన్ డైరెక్టర్ మిన్నల్ రవి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన సలహా మండలి సభ్యులు యం.సుబ్బయ్య, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, బిసి విభాగం తిరుపతి పార్లమెంటు నాయకుడు తీర్థం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# నాయకులు ప్రజలతో మమేకమై సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

**- శాంతి నగర్‌లో జల్ జీవన్ మిషన్‌లో భాగంగా 1 కోటి 48 లక్షలతో వాటర్ ట్యాంక్, పైప్ లైన్ నిర్మాణం చేసాం - వాటర్ పైప్ లైన్ల నిర్మాణం కోసం రోడ్ల తవ్వకాలు చేసే కాంట్రాక్టర్లు ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా పనులు పూర్తి చేయాలి - ప్రజా సమస్యల పరిష్కార సందర్భంగా అధికారులు బాధ్యతాయుతంగా పని చేయాలి - కోవూరు పంచాయతీలోని 1, 2 వార్డుల సందర్శన సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**









**నెల్లూరు, (రాజధాని వార్తలు):** ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కోవూరు పంచాతీలోని ప్రతి వార్డు సందర్శిస్తానన్నారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. స్థానిక నాయకులతో కలిసి కోవూరు పంచాతీలోని 1, 2 వార్డుల సందర్శన సందర్భంగా ఆమె ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. స్థానికంగా జరిగే అభివృద్ధి పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వివిధ ప్రజావసరాల సంబంధించిన అర్జీలు స్వీకరించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లా డుతూ శాంతి నగర్‌లో జల్ జీవన్ మిషన్‌లో భాగంగా 1 కోటి 48 లక్షలతో వాటర్ ట్యాంక్, పైప్ లైన్ నిర్మాణ పనులు కూడా దాదాపు పూర్తయ్యాయని త్వరలోనే ప్రారంభోత్సవం చేస్తామన్నారు. అలాగే 1, 2 వార్డులలో కొత్తగా వేస్తున్న వాటర్ పైప్ లైన్స్ కోసం రోడ్లు తవ్వేసిన కారణంగా స్థానికులు యిబ్బంది పడుతున్నారని పనులు పూర్తి చేసి ప్రజల రాకపోకలకు వున్న అడ్డంకులు తొలగించాలని ఆమె అధికారులను ఆదేశించారు. స్థానిక నాయకులు ప్రజావసరాల గుర్తించి ప్రజలతో మమేకమై పని చేయాలని సూచించారు. అధికారులు సైతం ప్రజా సమస్యల పరిష్కార విషయంలో నిర్లక్ష్యం చూపవద్దని అవినీతి తావివ్వకుండా పనిచేయాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో జవాబుదారితనం వుండాలని అధికారులు, నాయకులు సమన్వయంతో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్, రూరల్ వాటర్ వర్క్స్ మరియు విద్యుత్ శాఖా అధికారులతో పాటు, స్థానిక ప్రజా ప్రతినిధులు, కోవూరు టిడిపి మరియు కూటమి పార్టీల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో అన్నదానం



**గూడూరు, (రాజధాని వార్తలు):** గూడూరు పట్టణంలోని రాజా వీధిలో కొలువై ఉన్న శ్రీశ్రీశ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థా నంలో శనివారం సందర్భంగా దేవస్థాన పాలక మండలి చైర్మన్ శ్రీకంటి రామ్మోహనరావు, రాజ్యలక్ష్మి దంపతుల దాతృత్వంతో అన్న దాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థాన చైర్మన్ శ్రీ కంటి రామ్మోహన్ రావు మాట్లాడుతూ ప్రతి శనివారం దాతల సాయంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, భక్తులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించి, కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి కృపకు పాత్రుడు కావాలని కోరారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని అన్న ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు పేపళ్ళ అమరయ్య నాయుడు, కొమ్మా రవీంద్ర బాబు, పర్వతాల నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## గిరిజన కలం పలుకుతోంది

గిరిజన సంస్కృతిని పరిరక్షిస్తున్నాం అన్న పేరుతో వారికి ప్రత్యేక స్థానం ఆపాదించి వారినీ వారి ప్రాంతాలనూ ప్రత్యేక వార్తా కథనాలుగానూ, పరిశోధక అంశాలు గానూ ఎంచుకున్నాం తప్ప వారి జీవన స్థితిగతుల గురించి, వారిదైన అస్తిత్వం, పేదరికం, జీవన పోరాటాల గురించి ఆలోచించే తీరిక మనకు లేదు. నిన్నటిదాకా వారి గోడు వారు వ్యక్తం చేసుకునే అంత అక్షర పరిజ్ఞానం వారికి లేదు, ఉన్న కొద్ది మౌఖిక సాహిత్యమూ తెలుగు జానపద సాహిత్యంలో అంతర్భాగం అయిపోయి గిరిజన సాహిత్యం అనే పలుకే లేకుండా పోయింది. ఇప్పుడిపుడే తమకు అందుబాటులో గల తెలుగు సాహిత్యం సాయంతోనే గిరిజనులు తమ భావవ్యక్తీకరణ చేయడం ఆరంభించారు. గిరిజన యువత మొదట ఆకలి బాధ తీర్చుకోవడానికి ప్రభుత్వ గిరిజన ఆవాస కేంద్రాల్లో చేరి క్రమేణా బడిబాట పట్టి వరి బువ్వ రుచితో పాటు అక్షరాల రుచి మరిగి ఉన్నత చదువులు చదివి ఉద్యోగ ఉపాధి బాట పట్టి తమలోని అక్షర జ్ఞానం సాయంగా సృజనాత్మకత పెంచుకొని రచయితలుగా రూపాంతరం చెందారు. 18వ శతాబ్దం నుండే ఆదిలాబాద్ ప్రాంతంలో ప్రారంభమైన గిరిజన సాహిత్యం అన్ని ప్రాంతాలకు వ్యాపించినా, అదంతా గిరిజనేతరులు రాసిన "సానుభూతి గిరిజన సాహిత్యం" అనే చెప్పాలి. 21వ శతాబ్దం ప్రారంభంలో మొదలైన గిరిజన యువత సాహితీ సృజనతో గిరిజన సాహిత్యం రూపురేఖలు మారిపోయాయి. అచ్చమైన స్వానుభవ ప్రామాణిక గిరిజన సాహిత్యం మొదలైంది. ఎవరి బాధ గురించి వారే చెప్పడంలో ఆ బాధ తీవ్రత పూర్తిగా తెలుస్తాయన్నది, ఒకరి బాధను మరొకరు చెప్పడంలో ఆ తీవ్రత పలచబడుతుంది అన్నది స్వానుభవ గిరిజన సాహితీవేత్తల వాదన. గిరిజన సమాజాన్ని విభజించుకున్నట్టే స్వానుభవ గిరిజన సాహిత్యాన్ని కూడా మైదాన ప్రాంత, అటవీ ప్రాంత గిరిజన సాహిత్యాలుగా విభజించుకోవచ్చు. మైదాన ప్రాంత గిరిజన జాతి లంబాడాలకు లిపి లేకపోయినా వారి సాహిత్యం తెలుగు లిపి సాయంతో వెలువడుతూ 'కేంద్ర సాహిత్య పురస్కారం' పొందే స్థాయికి చేరుకుంది. ఈ సామాజిక వర్గ గిరిజనులు విద్యాపరంగా కూడా విశేషమైన కృషి చేస్తూ విశ్వవిద్యాలయ చదువులతో పాటు పరిశోధనలు సైతం చేసి వివిధ శాఖల్లో ఉన్నత, అత్యున్నత, రంగాలలో పదవులు చేపడుతున్నారు. సృజన రంగంలో కూడా విశేషంగా కృషి చేస్తున్నారు. నిజామాబాద్‌కు చెందిన సునావత్ రమేష్ కార్తీక్ నాయక్ తమ లంబాడా కుటుంబాల్లో నిత్యం చూసే సంఘటనలనే కథా వస్తువులుగా చేసుకుని వారి సంస్కృతీ సాంప్రదాయాలను ప్రపంచానికి చెప్పాలనే లక్ష్యంతో గోర్ బంజారా కథలను చక్కని శైలిలో అక్షరీకరించి 'ఢావ్లో' (విషాదగీతం) అనే కథా సంపుటి రాశాడు. 26 ఏళ్ల వయసులోనే 2024 కేంద్ర సాహిత్య యువ పురస్కారాన్ని పొందిన తొలి గిరిజన యువరచయితగా చరిత్రలో నిలిచాడు. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయ ఆచార్యుడు గోనా నాయక్ తన జీవిత చిత్రాన్ని కావ్యంగా రాసిన 'బతుకు' (2022) దీర్ఘ కవిత తొలి బంజారా గిరిజన దీర్ఘ కవితగా నిలిచింది. వీరు విశ్వవిద్యాలయ స్థాయిలో లంబాడ భాషా వికాసం కోసం విశేషమైన కృషి చేస్తున్నారు. గిరిజన తొలి మహిళా ఉపకులపతిగా, పరిశోధకురాలిగా నిలిచిన ఆచార్య సూర్యాధనుంజయ్ 'నల్లగొండ జిల్లా బంజారా సాహిత్యం జీవన చిత్రణ'పై పరిశోధన చేశారు. 'బంజారా నానీలు', 'కొంగు బంగారం' వంటి రచనలు చేశారు. 'కాక్లా' (2008) బంజారా కథతో ప్రసిద్ధి పొందిన తొలి బంజారా కథకుడు భూక్యా తిరుపతి కూడా కేంద్రీయ విశ్వవిద్యాలయం ఆచార్యుడే. మరి కొందరు బంజారా యువత కూడా తమ లంబాడా సాహితీ వికాసం కోసం కృషి చేస్తున్నారు. రాయలసీమకు చెందిన ఎరుకల సామాజిక వర్గ తొలి గిరిజన రచయితగా పలమనేరు బాలాజీ పేరు చెప్పాలి. ఉద్యోగ రీత్యా మండల అభివృద్ధి అధికారిగా ఉంటూనే రచయితగా కృషి చేస్తున్నారు. 1991లోనే కథారచనకు శ్రీకారం చుట్టినా, మొదట సాధారణ సామాజిక అంశాల కథలు రాసిన తర్వాత తమ సామాజిక వర్గ నేపథ్య కథలు రాయటం మొదలుపెట్టారు. 2009లో 'గది లోపలి గోడ' అనే తొలి గిరిజన కథ రాశారు, అనంతరం 'ఏకలవ్య కాలనీ' (2024) పేరుతో పూర్తి గిరిజన కథా సంపుటి ప్రచురించారు. నెల్లూరు ప్రాంతానికి చెందిన ఉపన్యాసకుడు వర్ధమాన గిరిజన కథా రచయిత, పరిశోధకుడు పులి చెంచయ్య తమ యానాది గిరిజన జీవితాల వాస్తవ చిత్రాలను కథలుగా వెలువరిస్తున్నారు. సవర గిరిజన నేపథ్యం నుంచి వచ్చిన ఆంగ్ల భాష అధ్యాపకుడు మల్లిపురం జగదీష్ ఉత్తరాంధ్ర గిరిజన జీవితాలను అద్దం పడుతూ అనేక కథలు కవితలు రాసి తొలి సవర గిరిజన కథకునిగా నిలిచారు. ఆయన రాసిన 'అక్షరాల దారిలో' (2000) తొలి గిరిజన కథ కాగా, పిదప 'శిలకోల' (2011), 'గురి' (2018) సంపూర్ణ గిరిజన కథా సంపుటాలు, 'దుర్ల' అనే కవితా సంపుటి రాశారు. పాల్వంచకు చెందిన కోయ గిరిజన ఉపాధ్యాయని, తొలి గిరిజన మహిళ కథా రచయిత్రి పద్దం అనసూయ తెలుగు భాషపై పట్టు సాధించి చిన్నతనంలో అమ్మమ్మ చెప్పిన కథల ప్రేరణతో, తమ సంస్కృతి సాంప్రదాయాలే వస్తువులుగా కథలు రాస్తూ 'చప్పుడు' (2019) కథా సంపుటి వెలువరించారు. కేవలం కథలు రాయడమే కాక గిరిజన భాషల అనువాద కార్యశాలల్లో, సెమినార్లలో పాల్గొంటూ తమ గిరిజన సంస్కృతి గొంతును వినిపిస్తున్నారు. మానుకోటకు చెందిన అధ్యాపక గిరిజన కవి పెనుక ప్రభాకర్ అచ్చంగా గిరిజన సంస్కృతి సమాజాల నేపథ్యంలో కవితలు రాసి 'తూతకొమ్ము' (2023) కవితా సంపుటి ప్రచురించి తొలి గిరిజన కవిగా నిలిచారు. వరంగల్ ప్రాంతానికి చెందిన మరో కోయ గిరిజన కవయిత్రి, అధ్యాపకురాలు కుంజా కళ్యాణి "నా భాషలోనే రాస్తాను, నా గొంతులోనే పలుకుతాను" అంటూ 'కంకపాద' (2024) కవితా సంపుటి ప్రచురించి తొలి గిరిజన కవయిత్రి అయ్యారు.

# వైభవంగా సత్తెమ్మ తల్లి, మరిడిమాంబ అమ్మవారి వార్షిక పండుగ

### - గ్రామాల నుంచితరలివచ్చిన వేలాది మంది భక్తులు - భక్తిశ్రద్ధలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు, ప్రసాద వితరణ.. అన్నదానం





**విశాఖ: సింహాచలం, (రాజధాని వార్తలు):** సింహాద్రి నాథుడు సోదరి అడవివరం శ్రీనివాస్ నగర్ పరిసర 14 గ్రామాల ప్రజల పొలిమేర దేవతగా విరాజిల్లుతున్న శ్రీ సత్తెమ్మ తల్లి మరిడిమాంబ అమ్మవారి వార్షిక పండుగ శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రతి ఏటా అమ్మవారి పుట్టినరోజుని పురస్కరించుకొని మార్చి 14న నిర్వహించే వార్షిక పండుగను ఈ ఏడాది కూడా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిపించారు. తెల్లవారుజామున అమ్మవారిని సుప్రభాత సేవతో మేల్కొల్పి ఆరాధన గావించారు. అనంతరం పలు గ్రామాల నుంచి తరలి వచ్చిన వేలాది మంది భక్తులందరికీ అమ్మవారి దర్శన భాగ్యం కల్పించారు. ఆలయ అర్చకులు కార్తీక్ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ రాపర్తి కన్నా ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు కంట్ల శ్రీనుబాబు దంపతులు అధ్యక్షులు పి.వెంకటరావులు అమ్మవారికి నూతన వస్త్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా భక్తులకి ప్రసాద వితరణ భారీ ఎత్తున అన్న సమారాధన కార్యక్రమాన్ని గావించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కన్నా మాట్లాడుతూ ప్రతి ఏటా అమ్మవారి వార్షిక పండగను అత్యంత వైభవంగా నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సంపూర్ణ సహకారం అందిస్తానన్నారు. ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ అందరి సహకారంతోనే అమ్మవారు ఆలయం అభివృద్ధి చేయగలిగామన్నారు. సింహాద్రి నాధుడు సోదరిగా పోలిమేర దేవతగా విరాజిల్లుతున్న సత్తెమ్మ తల్లి మరిడిమాంబ అమ్మవారు ఎంతో మహిమాన్వితురాలు అన్నారు. గ్రామ పొలిమేరలో కాపలాగా ఉండి దుష్టశక్తుల నుంచి ప్రజలను కాపాడుతున్న అమ్మవారి ఆశీస్సులు అన్ని గ్రామాల ప్రజల పైన ఉండాలని లోకమంతా సుభిక్షంగా ఉండాలని తాము కోరుకున్నట్లు చెప్పారు. ఆలయ కమిటీ సభ్యులు గంట్ల కనకరాజు బలిరెడ్డి శ్రీనివాస రావు, పారిశ్రామికవేత్త బీవీ కృష్ణారెడ్డి, స్థానికులు మహేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు దొంతల సంతోష్, నవయుగ సేవా సంఘం అధ్యక్షులు ప్రవీణ్‌తో పాటు వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. పండుగ సందర్భంగా అమ్మవారితో పాటు ఆలయాన్ని అత్యంత శోభాయమానంగా అలంకరించారు.

# విశాఖపట్నంలో ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆశయాలు మేరకు, విశాఖపట్నం జిల్లా అధ్యక్షుడు మరియు దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఆదేశాల మేరకు వంశీకృష్ణ శ్రీనివాస్ అన్న మార్గదర్శకత్వంలో మార్చి 14న జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈరోజు విశాఖపట్నం జిల్లా జనసేన పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం వంశీకృష్ణ శ్రీనివాస్ చేతుల మీదగా ఘనంగా నిర్వహించబడింది. కార్యక్రమంలో పాల్గొన్న జాతీయ బీసీ ప్రజా సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి మరియు 35వ వార్డు జనసేన ఇంచార్జ్ కోసూరి శ్రీనివాసరావు. ఈ సందర్భంగా కోసూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై జనసేన పార్టీ మరింత బలంగా పోరాడాలని సూచించారు. అందరికీ అందుబాటులో ఉండాలని నిరంతరం ప్రజా శ్రేయస్సుకై పాటుపడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జనసేన పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ శివప్రసాద్ రెడ్డి 35వ వార్డు అధ్యక్షులు లంకా త్రినాథ్, 34వ వార్డు లుక్స్ గణేష్ నాయకులు కార్యకర్తలు వీర మహిళలు పాల్గొన్నారు. అలాగే నాయకులందరూ పవన్ కళ్యాణ్ మార్గంలో నడుచుకుంటూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకు వచ్చి ఎప్పుడూ ప్రజల పక్షాన నిలబడాలని పిలుపునిచ్చారు.

# కార్యకర్తల కష్టంతోనే జనసేన పార్టీ బలమైన శక్తిగా ఎదిగింది : ఎంపీ ఉదయ్ శ్రీనివాస్



**కాకినాడ, (రాజధాని వార్తలు):** జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నాయకత్వంపై నమ్మకం, పార్టీ కార్యకర్తల రెక్కల కష్టంతోనే నేడు జనసేన పార్టీ బలమైన శక్తిగా ఎదిగిందని కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ అన్నారు. జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం కాకినాడ జిల్లాలో పలు నియోజక వర్గాల్లో నిర్వహించిన ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా కేంద్రం కాకినాడలో నగర పార్టీ అధ్యక్షులు, స్టేట్ సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొని పార్టీ జెండాను పరిష్కరించారు. అనంతరం కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం పిఠాపురం పట్టణాన్ని చేరుకుని ఉప్పాడ బస్టాండ్, నంది సెంటర్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు, అలాగే పిఠాపురం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పార్టీ శ్రేణులతో కలిసి భారీ కేక్‌ని కట్ చేసి, కార్యకర్తను ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం పార్టీ కార్యకర్తలతో కలిసి భారీ బైక్ ర్యాలీగా గొల్లప్రోలు పట్టణాన్ని చేరుకుని మొగలి సూరీడు చెరువు వద్ద ఏర్పాటు చేసిన 30 అడుగుల భారీ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అలాగే స్థానిక తహసిల్దార్ కార్యాలయ వెనక ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ గొల్లప్రోలు మండలం, చేబ్రోలులో పార్టీ కార్యాలయానికి చేరుకుని పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ప్రత్తిపాడు నియోజక వర్గం కత్తిపూడి, శంఖవరం గ్రామాల్లో నియోజకవర్గ సమన్వయకర్త మేడి శెట్టి సూర్య కిరణ్ (బాబీ) ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజంలో బలమైన మార్పు కోసం అధినేత పవన్ కళ్యాణ్ స్థాపించిన జనసేన పార్టీ దశాబ్ద కాలంలో అనేక కష్టాలు, సవాళ్లు ధీటుగా ఎదుర్కొని నేడు రాష్ట్ర రాజకీయాల్లో బలమైన శక్తిగా ఎదిగిందన్నారు. జీరో నుండి మొదలైన పార్టీ నేడు 100 శాతం స్ట్రైక్ రేట్‌తో రాష్ట్ర రాజకీయాలను శాసించే స్థాయికి ఎదగడం వెనక కార్యకర్తలలు, వీర మహిళలు కష్టం ఉందన్నారు. పవన్ కళ్యాణ్ నాయకత్వంపై రాష్ట్ర ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా సుపరిపాలనలో జనసేన పార్టీ భాగస్వామ్యం అవుతుందని, రాబోయే రోజుల్లో బూత్ స్థాయి నుండి పార్టీని మరింత బలోపేతం చేసి జనసేన పార్టీని బలమైన శక్తిగా మార్చేందుకు కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని, అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమంలో సాగుతున్న పార్టీ సభ్యత నమోదులో సాధక్‌లు మరింత క్రియాశీలకంగా వ్యవహరించి కాకినాడ జిల్లాను మొదటి స్థానంలో నిలిపేందుకు కృషి చేయాలని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు తుమ్మల రామస్వామి (బాబు), మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు, అధిక సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.

# సిహెచ్‌సిలో "డిసిహెచ్‌ఎస్" తనిఖీలు



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** సామర్లకోట కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో రోగులకు అందుతున్న సేవల నాణ్యత పై పరిశీలనకు గాను జిల్లా కమ్యూనిటీ హెల్త్ సూపరింటెండెంట్ డాక్టర్ స్వప్న సామర్లకోట సిహెచ్చి విచ్చేశారు. ఈ సంద ర్భంగా ఆమె ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, ఇంజక్షన్లు, వ్యాక్సిన్లు, పరిశుభ్రత హైజినిక్, రోగులకు అందుతున్న చికిత్సలు, ఆసుపత్రి మౌలిక సదుపాయాల ఏర్పాటు, కొరత, సీసీ కెమెరాలు ఏర్పాటు, వాటి ప్రయోజనాలు, ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న మందుల పరిస్థితి, సిబ్బంది కొరత, ప్రతిరోజు ఆసుపత్రికి వచ్చే రోగుల సంఖ్య, ఆసుపత్రిలో రోగులకు ఏర్పాటుచేసిన పడకల పరిస్థితి, వాటి పరిశుభ్రత తదితర అంశాలపై డిసిహెచ్ఎస్ డాక్టర్ స్వప్న, డాక్టర్ రాములు క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సేవలపై సిహెచ్ సి వైద్యాధికారి డాక్టర్ కార్తీక్ ను ప్రశ్నించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ స్వప్న మాట్లాడుతూ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ఆదేశాల మేరకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో క్వాలిటీ అసెస్మెంట్ తనిఖీల్లో భాగంగా ఆస్పత్రిని సందర్శించడం జరిగిం దన్నారు. ప్రజలకు అందించే వైద్య సేవలు మెరుగు పరచడంతో పాటు ఆసుపత్రుల అభివృద్ధికి ఈ తనిఖీలు దోహదపడతాయన్నారు. ఆస్పత్రిలో సేవలు అభినందనీయంగా ఉండి ఎంపికైన ఆసుపత్రులకు ఒక బెడ్‌కు సంబంధించి రూ. 10 వేలు చొప్పున ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందించే అవకాశం ఉందన్నారు. ఈ కారణంగా ప్రముఖ అప్పగించిన ఆసుపత్రుల్లో అసెస్మెంట్ తనిఖీలు నిర్వహిస్తున్నట్టు ఆమె తెలిపారు. ఈ తనిఖీల్లో ఆసుపత్రి వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# వంట గ్యాస్ కొరత లేదు : తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి స్పష్టం



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** సామర్లకోట మండలంలో వంట గ్యాస్ సిలిండర్ల కొరత లేదని కొన్ని దేశాల మధ్య జరుగుతున్న యుద్ధ వాతావరణం నేపథ్యంలో వస్తున్న వంటగ్యాస్ కొరత పుకార్లు నమ్మవద్దని తహసిల్దార్ కే చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సామర్లకోట పట్టణ పరిధిలో ఉన్న అన్ని గ్యాస్ ఏజెన్సీలను ఆయన శనివారం వీఆర్వోలతో కలిసి పరిశీలించారు. గ్యాస్ సిలిండర్లను నిల్వలను ప్రత్యక్షంగా చూసి నిర్ధారణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సామర్లకోట మండలంలో వంట గ్యాస్ కొరత అసలు లేదన్నారు. యుద్ధ వార్తలు వింటున్న ప్రజలు గ్యాస్ కొరత ఏర్పడుతుందనే భయంతో కంగారు పడుతున్నారని ఆయన అన్నారు. ప్రజలు భయంతో గృహాల్లో ఉన్న సిలిండర్లలో గ్యాస్ ఉండగానే గ్యాస్ కొరకు ఆన్లైన్ బుకింగ్ చేయడంతో గ్యాస్ బుకింగ్ సంఖ్య పెరిగి పోతూ వస్తుందన్నారు. ప్రజలు గ్యాస్ విషయంలో ఆందోళన చెందకుండా గ్యాస్ అయిన తర్వాత సిలిండర్ కోసం బుక్ చేసుకోవాలన్నారు. గ్యాస్ సిలిండర్ పొందే విషయంలో ఏమైనా ఇబ్బంది ఎదురైతే దగ్గర్లోని సచివాలయాలు గాని, రెవెన్యూ సిబ్బందిని గాని సంప్రదించి గ్యాస్ సమస్యలు పరిష్కరించుకోవచ్చునన్నారు. గ్యాస్ సిలిండర్ల కొరతకు సంబంధించి జిల్లాలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఒక ప్రత్యేక మొబైల్ నెంబర్‌గా 8886903611ను అధికారులు ఏర్పాటు చేశారన్నారు. ప్రజలు అవసరమైతే ఈ నెంబర్ను సంప్రదించి గ్యాస్ సమస్యను అధిగమించవచ్చునన్నారు. ఈ తనిఖీల్లో వీఆర్వో లోవరాజు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# చంద్రశేఖర స్వామి కళ్యాణ ఉత్సవాలకు ఆలయం ముస్తాబు

**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** పెద్దాపురం పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీ విశ్వేశ్వర చంద్రశేఖర స్వామి ఆలయంలో ఈనెల 27వ తేదీన జరగనున్న స్వామి వారి దివ్య వార్షిక కళ్యాణ మహోత్సవాలకు ఆలయం సుందరంగా ముస్తాబు అవుతోంది. ఉత్సవాల ఏర్పాట్లలో భాగంగా ఆలయ కార్య నిర్వహణ అధికారి కే జగదీశ్వరరావు, ఆలయ చైర్మన్ జట్లా యుగంధర ముక్తేశ్వరరావుల ఆధ్వ ర్యంలో ఆలయానికి అందమైన పెయింటింగ్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ప్రముఖ పారిశ్రామికవేత్త మట్టే సత్య ప్రసాద్ సహకారంతో ఈ పనులు జరుగుతున్నట్టు ఆలయ అధికారి జగదీ శ్వరరావు తెలిపారు. ఈ ఏడాది స్వామివారి కళ్యాణ మహోత్సవాలను ఘనంగా జరిపించేందుకు వీలుగా ఏర్పాట్లు చేస్తున్నట్టు ఆయన చెప్పారు. కాగా 27వ తేదీన జరిగే స్వామి వారి కళ్యాణ పూజల్లో పాల్గొనే దంపతులు పూజా రుసుము చెల్లించి వారి గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు చేయించుకోవాలని ఈవో జగదీశ్వర రావు తెలిపారు.

# త్రిష - విజయ్.. వ్వాటే టైమింగ్!



కొన్ని సందర్భాల్లో ఏవైనా హఠాత్తుగా జరిగితే అవి యాదృచ్ఛికంగా జరిగినవా? లేక ఎవరైనా ప్లాన్ చేసినట్లా? అనే డౌట్ కలుగుతుంది. ప్రస్తుతం తమిళ స్టార్ హీరో విజయ్ వ్యక్తిగత జీవితానికి సంబంధించిన కొన్ని తేదీలు కూడా అచ్చం అలాంటి చర్చకే దారి తీస్తున్నాయి. విడాకుల కేసు విచారణ తేదీ, తమిళనాడు ఎన్నికలు, ఓట్ల లెక్కింపు రోజు, నటి త్రిష పుట్టినరోజు.. ఇలా కీలకమైన తేదీలు దగ్గరగా రావడం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. అయితే విజయ్, ఆయన భార్య సంగీత మధ్య విడాకుల కేసు విచారణ ఏప్రిల్ 20న జరగనుందని కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. చాలా కాలంగా వీరిద్దరి మధ్య విభేదాలు ఉన్నాయని వార్తలు వినిపిస్తున్నప్పటికీ, దీనిపై ఇప్పటివరకు అధికారికంగా ఎలాంటి స్పష్టత లేదు. అదే సమయంలో తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు ఏప్రిల్ 23న జరగనున్నాయి.


ఇప్పటికే పూర్తిస్థాయిలో రాజకీయాల్లోకి విజయ్.. అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగా బరిలో దిగుతున్నట్లు కనిపిస్తున్నారు. కాబట్టి ఈసారి ఎన్నికలు.. ఆయనకు కీలకంగా మారాయి. అదే సమయంలో ప్రముఖ నటి త్రిష కృష్ణన్ తో విజయ్ డేటింగ్‌లో ఉన్నారని కొంతకాలంగా ఓ రేంజ్ లో వార్తలు వస్తున్నాయి. వీరిద్దరూ గతంలో అనేక సినిమాల్లో కలిసి నటించారు. ఆ సమయంలోనే వీరిద్దరి మధ్య మంచి అనుబంధం ఏర్పడిందని సినీ వర్గాల్లో చెప్పుకుంటారు. అయితే ఇటీవల సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న కొన్ని వీడియోలు, ఫోటోలు ఆ ప్రచారాలకు మరింత బలం చేకూర్చాయి. కొన్ని సందర్భాల్లో విజయ్, త్రిష కలిసి కనిపించిన వీడియోలు నెటిజన్ల దృష్టిని ఆకర్షించాయి. దీంతో వీరిద్దరి మధ్య సంబంధం ఉందనే ప్రచారం మరింత పెరిగింది.ఇక్కడ ఇంకో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు మే 4న జరగనుంది. అదే రోజు త్రిష కృష్ణన్ పుట్టినరోజు కూడా కావడం సోషల్ మీడియాలో మరోసారి చర్చకు కారణమైంది. ఈ తేదీలన్నింటినీ చూసి కొందరు నెటిజన్లు ఇది కేవలం యాదృచ్ఛికమా? అని ప్రశ్నిస్తుండగా, మరికొందరు మాత్రం డేట్స్ టైమింగ్ పై ఇప్పుడు ఇంట్రెస్టింగ్ కామెంట్లు పెడుతున్నారు. అయితే ఈ వార్తలపై విజయ్ గానీ, త్రిష గానీ ఇప్పటివరకు ఎలాంటి అధికారిక స్పందన ఇవ్వలేదు. విడాకుల కేసు, డేటింగ్ ప్రచారాలు, వైరల్ వీడియోలపై కూడా స్పష్టత రాలేదు. అందు వల్ల ప్రస్తుతం సోషల్ మీడియాలో వినిపిస్తున్న విషయాలు ఎక్కువగా ఊహాగానాలుగానే మిగిలిపోయాయి. మొత్తానికి చూస్తే విజయ్ వ్యక్తిగత జీవితం, తమిళనాడు రాజకీయ పరిణామాలు, త్రిష కృష్ణన్‌తో డేటింగ్ రూమర్లు.. ఈ మూడు అంశాలు ఒకేసారి చర్చలోకి రావడం సోషల్ మీడియాలో పెద్ద హాట్ టాపిక్‌గా మారింది.

# కీర్తి సురేష్ కొత్త మూవీ రిలీజ్ డేట్ ఫిక్స్.. ఈ చిత్రమైనా బాలీవుడ్‌లో పునాది వేస్తుందా?



టాలీవుడ్ మహానటి కీర్తి సురేష్ ప్రస్తుతం తన కెరీర్‌లో అత్యంత కీలకమైన దశలో ఉంది. వరుస పరాజయాలు పలకరిస్తున్న వేళ, ఈ మలయాళ ముద్దుగుమ్మ బాలీవుడ్‌పై భారీ ఆశలు పెట్టుకుంది. రాజ్‌కుమార్ రావు హీరోగా నటిస్తున్న 'రఫ్తార్' మూవీతో హిందీలో తన అదృష్టాన్ని పరీక్షించుకోబోతోంది. జూలై 24న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. మరి ఈ సినిమాతోనైనా కీర్తి మళ్లీ సక్సెస్ ట్రాక్ ఎక్కుతుందా? బాలీవుడ్‌లో గట్టి పునాది వేసుకుంటుందా? అన్నది ఇప్పుడు ఇండస్ట్రీలో ఆసక్తికర చర్చగా మారింది. ఆ వివరాలు చూద్దాం.. దక్షిణాదిలో ఒకప్పుడు స్టార్ హీరోయిన్‌గా వెలిగిన కీర్తి సురేష్‌కు ఈ మధ్య కాలం అస్సలు కలిసి రావడం లేదు. గత ఏడాది వచ్చిన 'ఉప్పు కప్పురంబు', 'రివాల్వర్ రీటా' వంటి సినిమాలు బాక్సాఫీస్ వద్ద చేదు అనుభవాన్నే మిగిల్చాయి. దీంతో కీర్తి తన ఫోకస్‌ను బాలీవుడ్ వైపు మళ్లించింది. ఇప్పటికే 'బేబీ జాన్' సినిమాతో హిందీ ఎంట్రీ ఇచ్చినప్పటికీ, అది ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేదు. ఇప్పుడు రాజ్‌కుమార్ రావు సరసన చేస్తున్న 'రఫ్తార్' ఆమెకు రెండో బాలీవుడ్ ప్రాజెక్ట్.ఇక ఈ సినిమా ఫలితం ఆమె హిందీ కెరీర్‌ను డిసైడ్ చేయనుంది. తాజా సమాచారం ప్రకారం 'రఫ్తార్' సినిమాను జూలై 24న థియేటర్లలోకి తీసుకురావడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఈ సినిమాలో రాజ్‌కుమార్ రావు లాంటి టాలెంటెడ్ నటుడు ఉండటం కీర్తికి ఒక ప్లస్ పాయింట్ అని చెప్పాలి. అయితే, రాజ్‌కుమార్ రావు విమర్శకుల ప్రశంసలు అందుకునే చిత్రాలు చేస్తారు కానీ, కమర్షియల్ మాస్ హీరో కాదనే అభిప్రాయం ట్రేడ్ వర్గాల్లో ఉంది. అందుకే ఈ సినిమా ప్రమోషన్స్ గట్టిగా ఉంటే తప్ప బాలీవుడ్ ఆడియన్స్‌ను థియేటర్లకు రప్పించడం కష్టమనే టాక్ వినిపిస్తోంది. మరోవైపు సోషల్ మీడియాలో కీర్తి సురేష్ కెరీర్ గురించి రకరకాల చర్చలు నడుస్తున్నాయి. సౌత్‌లో అవకాశాలు తగ్గడం వల్లే ఆమె బాలీవుడ్‌కు వెళ్లిందని కొందరు నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. పైగా 'రఫ్తార్' సినిమా విడుదల దగ్గరపడుతున్నా, ఇప్పటివరకు పెద్దగా బజ్ లేకపోవడం గమనార్హం. ఇక ప్రస్తుతం కీర్తి సురేష్ గణేష్ రాజ్ దర్శకత్వంలో 'కన్నివేడి' మరియు మిస్కిన్‌తో ఒక సినిమా చేస్తోంది. కానీ ఆమె ఎంచుకుంటున్న కథలు అంత ప్రామిసింగ్‌గా లేవని, ఇకనైనా కీర్తి సెలెక్టివ్‌గా ఉండాలని విశ్లేషకులు సూచిస్తున్నారు. ఇక ప్రస్తుతానికి కీర్తి సురేష్ కెరీర్ ఒడిదుడుకుల్లో ఉన్న మాట వాస్తవం. ఒకప్పుడు గ్లామర్ మరియు పర్ఫార్మెన్స్‌తో అలరించిన ఈ భామకు ఇప్పుడు ఒక సాలిడ్ హిట్ అవసరం. జూలైలో రాబోతున్న 'రఫ్తార్' ఒకవేళ సర్ప్రైజ్ హిట్ అయితే మాత్రం కీర్తి మళ్ళీ ఫామ్‌లోకి రావడం ఖాయం. ఏదేమైనా తన నటనతో కోట్లాది మంది అభిమానులను సంపాదించుకున్న కీర్తి సురేష్, ఈ బాలీవుడ్ చిత్రంతోనైనా గ్రాండ్ కమ్ బ్యాక్ ఇవ్వాలని కోరుకుందాం.

# కొత్త సంస్థతో అలియాభట్ ఏం చేయబోతుంది?




బాలీవుడ్ స్టార్ అలియా భట్ కేవలం నటనకే పరిమితం కాకుండా నిర్మాతగా కూడా తన సామ్రాజ్యాన్ని వేగంగా విస్తరిస్తోంది. ఇప్పటికే ఎటర్నల్ సన్ షైన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై డార్లింగ్స్, జిగ్రా వంటి వైవిధ్యమైన చిత్రాలను నిర్మించిన సంగతి తెలిసిందే. తాజాగా తన 33వ పుట్టినరోజును పురస్కరించుకుని -ఎటర్నల్ కిడ్స్- అనే మరో కొత్త నిర్మాణ సంస్థని ప్రారంభించి ఆశ్చర్యపరిచింది. తన మాతృ సంస్థకు ఇదొక చిన్నారిలాంటిదని, పిల్లల కోసం అద్భుతమైన కథలను అందించడమే లక్ష్యమని పేర్కొంది. అలియా భట్ ఈ కొత్త సంస్థ ద్వారా ప్రధానంగా తన బాల్యానికి సంబంధించిన జ్ఞాపకాలను, తాతయ్య నరేంద్రనాథ్ రజ్దాన్ చెప్పిన కథలను వెండితెరపైకి తీసుకురావాలని భావిస్తోంది. మా చిన్నప్పుడు మేము పెరిగిన కథలను మళ్ళీ సజీవం చేయబోతున్నాం అంటూ ఆమె ఎమోషనల్ అయింది. ఈ కొత్త బ్యానర్‌లో ఇప్పటికే మూడు ప్రాజెక్టులు పట్టాలెక్కడం విశేషం. సీ, జీ, ఎం అనే సినిమాలను నిర్మిస్తుంది. వీటికి సంబంధించిన పేర్లను త్వరలో వెల్లడించనుంది. ఇవీ ఆమె చిన్న నాటి జ్ఞాపకాల నుంచి పుట్టిన కథలుగా తెలుస్తోంది. గతంలో ఎటర్నల్ సన్ షైన్ ప్రారంభించినప్పుడు అలియా భట్ చాలా జోరుగా సినిమాలు తీస్తుందని అందరూ భావించారు. అయితే ఆ సంస్థలో కేవలం పరిమితంగా ప్రయోగాత్మక చిత్రాలే చేస్తున్నారు. తాజాగా ఎటర్నల్ కిడ్స్ ద్వారా మళ్ళీ యాక్టివ్ మోడ్‌లోకి రావడం గమనార్హం. తల్లిగా మారిన తర్వాత పిల్లల కంటెంట్ పట్ల ఆమెకు ఆసక్తి పెరిగిందని, అందుకే తన కూతురు రాహా వంటి చిన్నారులందరినీ అలరించేలా ఫ్యామిలీ - ఫ్రెండ్లీ కథలను నిర్మించడమే తన తదుపరి లక్ష్యమని అమ్మడు గత ఇంటర్వ్యూలలోనే సూచన ప్రాయంగా చెప్పింది. నిర్మాతగా అలియా కేవలం సొంత సినిమాలకే పరిమితం కాకుండా, కొత్త టాలెంట్‌ను కూడా ప్రోత్సహిస్తోంది. ప్రస్తుతం ఆమె తన సోదరి షాహీన్ భట్‌తో కలిసి అమెజాన్ ప్రైమ్ వీడియో కోసం డోంట్ బీ షై అనే రొమాంటిక్ కామెడీ చిత్రాన్ని నిర్మిస్తోంది. జిగ్రా వంటి సీరియస్ సినిమాల తర్వాత మళ్ళీ వినోదానికి ప్రాధాన్యతనిస్తూ, వైవిధ్యమైన జోనర్లలో తన నిర్మాణ సంస్థను పరుగులు పెట్టించాలని అమ్మడిలో గట్టి పట్టుదల కనిపిస్తోంది. ప్రస్తుతం అలియా భట్ నటిగా ఆల్ఫా, లవ్ అండ్ వార్ వంటి భారీ చిత్రాల్లో నటిస్తోన్న సంగతి తెలిసిందే. నిర్మాతగా ఎటర్నల్ కిడ్స్ ద్వారా విభిన్నమైన అభిరుచిని చాటుకుంటోంది. మొదటి సంస్థతో పోలిస్తే ఈ కొత్త విభాగం మరింత వేగంగా ప్రాజెక్టులను పూర్తి చేసేలా కనిపిస్తోంది. చిన్నపిల్లల ప్రపంచంలో అలియా సృష్టించబోయే మ్యాజిక్ ఎలా ఉంటుందో చూడాలని అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అలాగే అలియా భట్ ఆర్ ఆర్ ఆర్ తర్వాత తెలుగు సినిమాల్ని లైట్ తీసుకుంది. అవకాశాలు వస్తున్నా నో చెబుతుంది. అయినా అమ్మడి వెంట దర్శక, నిర్మాతలు పడుతున్నారు? దీంతో అమ్మడు అలియా టాలీవుడ్లో డిమాండింగ్ భామగానూ మారింది.

# ఆస్కార్ రెడ్ కార్పెట్‌పై భర్తతో మెరిసిన ఈషా అంబానీ





ప్రపంచ సినిమా వేదికపై భారతీయుల సందడి పెరిగింది. ప్రతిష్టాత్మక 98వ ఆస్కార్ వేడుకలలో రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీ తనయ ఈషా అంబానీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. తన భర్త ఆనంద్ పిరమాల్‌తో కలిసి రెడ్ కార్పెట్‌పై మెరిసిన ఈషా, వింటేజ్ లుక్‌లో నెటిజన్లను కట్టిపడేశారు. కేవలం ఫ్యాషన్ కోసమే కాకుండా, భారతీయ సంస్కృతిని మరియు ఇండియన్ సినిమా గౌరవాన్ని అంతర్జాతీయ స్థాయిలో చాటిచెప్పే లక్ష్యంతో ఆమె ఈ వేడుకలో పాల్గొనడం విశేషం. ఆస్కార్ వేడుకలంటేనే రంగుల ప్రపంచం. అటువంటి చోట ఈషా అంబానీ తన ఫ్యాషన్ సెన్స్‌తో అందరి దృష్టిని ఆకర్షించారు. ప్రముఖ ఇటాలియన్ డిజైనర్ వాలెంటినో 2006-2007 వింటర్ కలెక్షన్‌కు చెందిన వింటేజ్ గౌనులో ఆమె దేవకన్యలా మెరిసిపోయారు. దీనికి జతగా ధరించిన చోకర్ స్టైల్ డైమండ్ నెక్లెస్ ఆమె లుక్‌కు రాజసాన్ని అద్దింది. ఇక గతంలో మెట్ గాలా వంటి అంతర్జాతీయ ఫ్యాషన్ ఈవెంట్లలో సందడి చేసిన ఈషా, ఆస్కార్ వేదికపై అడుగుపెట్టడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. అంతర్జాతీయ వేదికపై భారతీయ సినిమా ఖ్యాతి: ఈషా అంబానీ కేవలం అతిథిగా మాత్రమే ఆస్కార్‌కు వెళ్లలేదు. భారతీయ సినిమాను మరియు మన గొప్ప సంస్కృతిని ప్రపంచానికి మరింత చేరువ చేసే ఒక గొప్ప ఉద్దేశంతో ఆమె అక్కడ అడుగు పెట్టారు. ఇక ఈ వేడుకకు ముందు ఆమె అకాడమీ మ్యూజియం ఆఫ్ మోషన్ పిక్చర్స్‌ను సందర్శించారు. ఇండియన్ సినిమాకు అంతర్జాతీయ గుర్తింపు తీసుకు రావడానికి, మన కళాకారుల ప్రతిభను ప్రపంచ వేదికలపై ప్రదర్శించడానికి తీసుకోవాల్సిన చర్యల గురించి ఆమె అక్కడ చర్చించినట్లు సమాచారం. భారతదేశంలో కళలను ప్రోత్సహించడంలో నీతా ముకేశ్ అంబానీ కల్చరల్ సెంటర్ కీలక పాత్ర పోషిస్తోంది. ఇప్పుడు ఈ సంస్థను అంతర్జాతీయ స్థాయి సంస్థలతో అనుసంధానం చేసే పనిలో ఈషా నిమగ్నమయ్యారు. అకాడమీ మ్యూజియంతో కలిసి NMACC భవిష్యత్తులో పని చేసే అంశాలపై ఆమె చర్చలు జరిపారు.

ఇక దీనివల్ల హాలీవుడ్ మరియు టాలీవుడ్- బాలీవుడ్ మధ్య సంబంధాలు మరింత బలపడతాయని, మన దేశీయ కళాకారులకు ప్రపంచ వ్యాప్తంగా మరిన్ని అవకాశాలు లభిస్తాయని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రపంచ వేదికపై మన ముద్ర: ఇక మొత్తానికి 98వ ఆస్కార్ వేడుకలు భారతీయులకు ఎన్నో తీపి జ్ఞాపకాలను మిగిల్చాయి. ఒకవైపు మన నటులకు నివాళులు దక్కడం, మరోవైపు ఈషా అంబానీ వంటి వారు భారతీయ ప్రతినిధులుగా అక్కడ సందడి చేయడం గర్వించదగ్గ విషయం. తన భర్త ఆనంద్‌తో కలిసి ఆమె దిగిన ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్నాయి. ఇక వ్యాపార రంగంలోనే కాదు, ఇలాంటి సాంస్కృతిక వేదికలపై కూడా మన భారతీయులు తమదైన ముద్ర వేయడం భవిష్యత్తులో మన సినిమా స్థాయిని మరింత పెంచుతుందనడంలో సందేహం లేదు.

# పల్లవించిన పదనిసలు - పరవళ్లు తొక్కిన పదనర్తనలు - కన్నుల పండుగగా సాంస్కృతికోత్సవం






**విజయనగరం, (రాజధాని వార్తలు):** ఉగాది సంబరాలు పేరిట విజయనగరం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో తెలుగు భాషా పరిరక్షణ సమితి, ఘంటసాల సంగీత సాంస్కృతిక సమాఖ్య, చిన్న శ్రీను సోల్జర్స్ సంస్థ సంయుక్తంగా నిర్వహించిన సాంస్కృతికోత్సవంలో పదనిసలు పల్లవించాయి. పదనర్తనలు పరవళ్లు తొక్కాయి. చిన్నారుల నృత్య ప్రదర్శనలు కనువిందు చేసాయి. కళాకారుల గీతాలు వీనుల విందు గావించాయి. మొత్తంగా సాంస్కృతికోత్సవం పండుగ వాతావరణాన్ని ప్రతిబింబించింది. సమాఖ్య వ్యవస్థాపకులు సముద్రాల గురుప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న చిన్న శ్రీను సోల్జర్స్ సంస్థ అధ్యక్షురాలు జ్యోతి ప్రజ్వలనం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ నవ చైతన్యానికీ విశ్వసౌందర్యానికీ ప్రతీక ఉగాది. కొత్త ఆశల చిగుళ్లను ఆవిష్కరించే వసంతం ఉగాది. తెలుగువారి తొలి పండుగ ఉగాది. వసుధ మీదకు వసంతం వస్తోందని త్వరలో రానున్న ఉగాది విజయనగరం ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని, అందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. సముద్రాల గురుప్రసాద్





మాట్లాడుతూ కాలం మార్పుల ప్రవాహమని, సుఖ దుఃఖాలూ, శుభాశుభాల నిరంతర పరంపర అని అన్నారు. వచ్చే మార్పులు ఎప్పటికప్పుడు నిత్య నూతనాలు, నవనవోన్మేషాలు అని సర్వమూ ఈశ్వర ప్రసాదమూ, భగవద్విలాసమూఅని భావించి నారాయణుని ఆస్వాదించే ఆత్మస్థైర్యాన్ని ఆ జగదీశ్వరుడు అందరికీ ప్రసాదించాలని అభిలషించారు. 2026 ఉగాదిని పురస్కరించుకుని నృత్య రంగంలో వరలక్ష్మి త్యాగరాజ కళాశాలకు చెందిన గాయత్రి, అమృతవర్షిణి డాన్స్ స్కూల్‌కు చెందిన తెలికిచెర్ల సౌమ్య, లయ లాస్య డాన్స్ స్కూల్‌కు చెందిన బెల్లాన రాజు, విశ్వకర్మ డాన్స్ అకాడమీకి చెందిన ప్రవీణ్‌కుమార్ ఆచార్య, కుమారి హర్షితలకు, సేవారంగం నుండి ముళ్లపూడి సుభద్రాదేవి, డివి సత్యనారాయణ, డిమ్స్ రాజు, తాడేపల్లి నాగేశ్వరరావులకు, పాత్రికేయ రంగం నుండి కె జె శర్మ, మజ్జి శివకుమార్‌లకు, వెంట్రిలాక్విజమ్ నుండి శ్రీనివాస పండిట్, ఫోటోగ్రఫీ రంగం నుండి బుర్రా శ్రీనివాసరావులకు , కళారంగం నుండి గంటా లక్ష్మీలకు ఉగాది పురస్కారాలను సమాఖ్య అధ్యక్షులు గురుప్రసాద్‌తో కలసి చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరి సహస్ర ప్రదానం చేసారు. కార్యక్రమానికి ముందుగా చిన్నారులు ప్రదర్శించిన నృత్యప్రదర్శనలు అందరినీ అలరించాయి. నృత్యం చేసిన చిన్నారులను విజయనగరంకు గర్వకారణంగా నిలిచిన వరలక్ష్మి త్యాగరాజ నృత్యకళాశాల వ్యవస్థాపకురాలు లక్ష్మిరామదాసు ఆశీర్వదించారు.

# జిల్లాలో గ్యాస్ కొరత లేదు : జె సి యశ్వంత్ కుమార్ రెడ్డి తనిఖీల్లో వెల్లడి.. రూమర్లకు ఫుల్ స్టాప్



**పార్వతీపురం, (రాజధాని వార్తలు):** రాష్ట్రంలో గృహ వినియోగదారులకు గ్యాస్ కొరత లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధం కారణంగా రాష్ట్రంలో వంట గ్యాస్ కొరత ఉందని సోషల్ మీడియోలో జరుగుతున్న ప్రచారం నమ్మొద్దని ప్రభుత్వం కోరింది. వినియోగదారుల అనవసర ఆందోళనల నేపథ్యంలో గ్యాస్ ఏజెన్సీలను తనిఖీ చేయాలని, సంబంధిత తాసిల్దారులకు, సబ్ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశామని దానిపై జిల్లాలో ఉన్న అన్ని గ్యాస్ ఏజెన్సీ తనిఖీ చేయడం జరిగిందని ఏ విధమైన కొరతలేదని జాయింట్ కలెక్టర్ యశ్వంత్ కుమార్ రెడ్డి తెలిపారు. ఎవరైనా కృత్రిమ కొరత సృష్టించే వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించామని తెలిపారు.ప్రభుత్వ సూచనలతో పార్వతీపురం మన్యం జిల్లాలో జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి జిల్లా పరిధిలో పలు ఏజెన్సీలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లాలో వినియోగదారుల అవసరాలకు తగిన విధంగా ఎల్పీజీ గ్యాస్ నిల్వలు ఉన్నట్లు చెప్పారు. గ్యాస్ దొరకదనే అపనమ్మకంతో ఎవరూ ఆందోళన చెందవద్దని జేసీ కోరారు. జిల్లా పరిధిలో రోజువారీగా మూడు నుంచి నాలుగు వేల కలెక్షన్లు సరఫరా చేస్తున్నట్లు వివరించారు. ఇక రాష్ట్ర వ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉందని ప్రభుత్వం వెల్లడించింది. ఎక్కడ కృత్రిమ కొరత రాకుండా చర్యలు తీసుకుంటోంది తెలిపారు.

# ఉపాధి హామీ పరిరక్షణ యాత్రను జయప్రదం చేయండి : నియోజకవర్గ ఇన్చార్జ్ దుర్గాప్రసాద్

**గజపతినగరం, (రాజధాని వార్తలు):** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల ఈనెల 15వ తేదీన పారాదిలో జరిగే ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర సమావేశానికి హాజరవుతున్నారని గజపతినగరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ దుర్గాప్రసాద్ విలేకరులకు తెలియజేశారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షురాలు 15వ తేదీ ఉదయం 11 గంటలకు గజపతినగరం మీదుగా పారాది వెళుతున్నారని దుర్గాప్రసాద్ చెప్పారు. ఆదివారం వైయస్ షర్మిల ఉపాధి హామీ పరిరక్షణ యాత్రలో భాగంగా గజపతినగరంలో ఉపాధి హామీ కూలీలతో మాట్లాడతారని దుర్గాప్రసాద్ తెలియజేశారు. కావున నియోజకవర్గంలోని నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిలకి స్వాగతం పలికే కార్యక్రమంలో పాల్గొనాలని నియోజకవర్గ ఇన్చార్జ్ దుర్గాప్రసాద్ పిలుపునిచ్చారు.



# అమర్ పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు

**విజయనగరం, (రాజధాని వార్తలు):** పట్టణంలో ధర్మపురి రోడ్డు వద్ద గల అమర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం వార్షికోత్సవ వేడుకలను పాఠశాల డైరెక్టర్ వి.ఇందుమతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులకు ఉదయం గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాల స్థాపించిన నాటి నుండి ప్రతి ఏటా వార్షికోత్సవ వేడుకలను విద్యార్థులు వారి తల్లిదండ్రుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామన్నారు. దీనివల్ల విద్యార్థులకు స్నేహభావం పెరుగుతుందన్నారు. విద్యార్థులకు అతి తక్కువ ఫీజులతో అత్యుత్తమ విద్యా బోధన అమర్ పాఠశాలలో అందిస్తున్నామన్నారు. ఇటువంటి కార్యక్రమానికి సహకరించిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు



ఉపాధ్యాయులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. అనంతరం విద్యార్థులు పలు సంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ టి.రాంబాబు వైస్ ప్రిన్సిపాల్ ఏ.శారద తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్‌లో ఇచ్చే తీర్పు అంతిమ తీర్పు కక్షిదారులు ఉపయోగించుకోవాలి




**శ్రీకాళహస్తి, (రాజధాని వార్తలు):** ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆదేశాల మేరకు శనివారం రోజున జాతీయ లోక్ అదాలత్ శ్రీకాళహస్తి పట్టణంలోని కోర్ట్ ఆవరణలో 12వ అదనపు జిల్లా జడ్జ్ శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జ్ బేబీ రాణి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, జూనియర్ సివిల్ జడ్జ్ కృష్ణప్రియ, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ సాంబశివ, న్యాయవాదులు, శ్రీకాళహస్తి బార్ అసోసియేషన్ మెంబర్లు, అన్ని శాఖల ఉన్నత అధికారులు, కక్షిధారులు పాల్గొన్నారు. ముందుగా కోర్ట్ ఆవరణలో తిరుపతి, సంకల్ప హాస్పిటల్ వారు మెడికల్ క్యాంప్ నిర్వచించారు. దీన్ని న్యాయమూర్తులు ప్రారంభించి వైద్య పరీక్షలు చేసుకున్నారు. ఈ సందర్బంగా న్యాయమూర్తి శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ జరుగుతున్న జాతీయ లోక్ అదాలత్ విజయవంతం చేయాలని కోరారు, కక్షిదారులకు అవగాహన కల్పించి లోక్ అదాలత్ ద్వారా అప్పిలేని తీర్పును పొందవచ్చని అన్నారు. రాజీమార్గంలో కేసులు పరిష్కరించుకోవడం వల్ల సమయము, ధనము ఆదా అవుతుందని, లోక్ అదాలత్ తీర్పు అంతిమ తీర్పు, దానికి అప్పిలు ఉండదని తెలిపారు. ఈ లోక్ అదాలత్‌లో అన్ని రకాల సివిల్ కేసులు రాజీ చేసుకోవచ్చు అని, రాజీకి లోబడిన క్రిమినల్ కేసులను రాజీ చేసుకోవచ్చని తెలిపారు. ఈ లోక్ అదాలత్‌లో ప్రీలిటికేషన్ కేసులు అనగా కోర్ట్‌లో పెండింగ్ లేని కేసులు రాజీ చేస్తారని కక్షదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, లోక్ అదాలత్ జయప్రదం చేయాలని కోరారు. ముఖ్యంగా అన్ని శాఖల ఉన్నతాధికారులకు లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యేలా చూపాలని తెలిపారు. కాగా శనివారం జరిగిన లోక్ అదాలత్‌లో సుమారు 1937 కేసులు పరిష్కరించామని, సుమారు నగదు రూపంలో ఒక కోటి, ఒక లక్ష 73 వేల, 495 రూపాయలు వసూలు అయినట్లు జడ్జి తెలిపారు.

# ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని ఎలెక్సెంట్రా -2026 లో సీతం విద్యార్థుల ప్రతిభ



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** విశాఖపట్నంలోని ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని ఈసీఈ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఎలెక్సెంట్రా-2026లో భాగంగా నిర్వహించిన ప్రాజెక్ట్ ఎక్స్‌పోలో విజయనగరంలోని సీతం కళాశాల విద్యార్థులు రెండవ బహుమతి లభించింది. సీతంలో కళాశాలలో ఈసీఈ విభాగంలో రెండవ సంవత్సరం బి.టెక్ విద్యార్థులు ఎం.హైమ, ఎస్.తేజశ్రీవల్లి, పి.అఖిల్ మరియు మిస్టర్ కె.శ్రీనివాసరావులతో కూడిన బృందం "ఓపెన్‌సివిని ఉపయోగించి వర్చువల్ డాష్‌బోర్డ్" అనే వినూత్న ప్రాజెక్ట్‌ను రూపొందించారు. ఈ ప్రాజెక్ట్ 40 పోటీ నమూనాలలో రెండవ బహుమతికి ఎంపికైంది. ఇది విద్యార్థుల సాంకేతిక సృజనాత్మకత మరియు కంప్యూటర్ విజన్ టెక్నాలజీల ఆచరణాత్మక అనువర్తనాన్ని ప్రదర్శిస్తుంది. ఈ ప్రాజెక్ట్ యొక్క ప్రధాన ఉద్దేశం ప్రత్యక్ష సంబంధం లేకుండా పరికరాలను నియంత్రించడం. కంప్యూటర్ వెబ్ కెమెరా చేతి కదలికలను గుర్తించడానికి ఉపయోగించబడుతుంది, ఆపై సంబంధిత లోడ్లు పనిచేస్తాయి. ఈ ప్రాజెక్ట్ ప్రధానంగా ఏటీఎంస్ మరియు ఇండస్ట్రీస్‌కు వర్తిస్తుంది. ఆంధ్రా యూనివర్సిటీ మాజీ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ డాక్టర్ శశి భూషణ్ సర్టిఫికెట్లు మరియు బహుమతులను అందజేశారు. విద్యార్థులు సాధించిన విజయాన్ని అభినందించారు మరియు వినూత్న పరిశోధన మరియు సాంకేతిక అభివృద్ధిని కొనసాగించమని వారిని ప్రోత్సహించారు. సీతం డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణరావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి వి రామమూర్తి, ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ టి.దామోదర్ నాయుడు,ఇతర అధ్యాపకులు, ఇతర విద్యార్థులు విజేతలను అభినందించారు. మరియు వారి అంకితభావం మరియు జట్టు కృషిని అభినందించారు.

# పీ4 స్ఫూర్తితో బీసీ బాలికల వసతి గృహంలో ఉచిత ఇ.ఎన్.టీ వైద్య శిబిరం

**కావలి, (రాజధాని వార్తలు):** పట్టణంలో ఉన్న ప్రభుత్వ బీసీ బాలికల వసతి గృహంలో పీ4 స్ఫూర్తితో ఉచిత ఇ.ఎన్.టీ వైద్య శిబిరం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేపట్టిన పీ4 కార్యక్రమం ప్రేరణతో జరిగింది. కావలి పట్టణంలోని బాపూజీ నగర్‌లో ఉన్న ప్రభుత్వ బీసీ బాలికల వసతి గృహంలో సంయుక్త సేవా సంస్థ ఆధ్వర్యంలో, కావలికి చెందిన మేఘన స్టార్ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ సి.విజయ భాస్కరరావు విద్యార్థినులకు చెవి, ముక్కు, గొంతుకు సంబంధించిన సమస్యలు రాకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మొబైల్ ఎండోస్కోపీ యూనిట్ ద్వారా సుమారు 250 మంది విద్యార్థినులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అంద జేశారు. ఈ కార్యక్రమంలో కావలి నియోజకవర్గ యంగ్ ప్రొఫెషనల్ మరియు పీ4 కోఆర్డినేటర్ గుండెమడుగుల సత్యానందం, హాస్టల్ వార్డెన్లు విజయలక్ష్మి, నాగేశ్వరి, సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యంగ్ ప్రొఫెషనల్ సత్యానందం మాట్లాడుతూ పీ4 స్ఫూర్తితో నిరుపేద విద్యార్థినులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించేందుకు ముందుకు వచ్చిన డాక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

డాక్టర్ సి.విజయ భాస్కరరావు మాట్లాడుతూ విద్యార్థినులు చెవి, ముక్కు, గొంతు సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఒకవేళ ఎవరికైనా సమస్యలు ఉంటే స్టూడెంట్ ఐడీ కార్డు తీసుకుని తనను సంప్రదిస్తే రాయితీతో మెరుగైన వైద్యం అందిస్తామని హామీ ఇచ్చారు.

# భావి భారత పౌరులుగా ఎదగటానికి ఒక చక్కని వేదిక అబ్దుల్ కలాం బాలల పార్లమెంట్







**తాడేపల్లి, (రాజధాని వార్తలు):** తాడేపల్లి మండలం బ్రహ్మానందపురం గ్రామంలో శనివారం గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ సిస్టర్స్ చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్ట్ ఆద్వర్యంలో తాడేపల్లి మండలం బ్రహ్మానందపురం ఏరియాలో ఉన్న అంగన్వాడీ సెంటర్ నందు ఏ.పి.జె. అబ్దుల్ కలాం బాలల పార్లమెంట్ సమావేశం జరిగినది. ఈ సమావేశంలో 12 మందిని మంత్రులుగా ఎన్నుకోవటం, ఎన్నికైన మంత్రు లకు, పార్లమెంట్ సభ్యులకు వారి వారి భాద్యతలు విధుల గురించి చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సిస్టర్ విద్యా ఈ విధంగా మాట్లాడారు.

బాలల పార్లమెంట్ అనేది 5–18 సంవత్సరాల మధ్య వయస్సు గల పిల్లలు, తమ గ్రామ లేదా పాఠశాల స్థాయిలో ప్రజాస్వామ్య విధానాలను, నాయకత్వ లక్షణాలను నేర్చుకునే వేదిక, ఇది పిల్లల హక్కులు, విద్య, ఆరోగ్యం, మరియు పర్యావరణం వంటి అంశాలపై చర్చిస్తూ, తమ సమస్యలను పరిష్కరించుకోవడానికి, వారి భాగస్వామ్యాన్ని మెరుగుపరచడానికి ఏర్పాటు చేయబడిన ఒక చక్కని వేదిక అని మన తాడేపల్లి మండలంలో 10 గ్రామాలలో ఇలానే బాలల పార్లమెంట్ గ్రూప్‌లు ఏర్పాటు చేయటం జరిగింది అని అన్నారు. తరువాత కమ్యూనిటీ ఆర్గనైజర్ అత్తోట పోతురాజు మాట్లాడుతూ ఏ పి జె అబ్దుల్ కలాం బాలల పార్లమెంట్ ముఖ్య ఉద్దేశం పిల్లల్లో బాధ్యత, నాయకత్వ నైపుణ్యాలను పెంపొందించడం, ప్రజాస్వామ్యంపై అవగాహన ఓటింగ్, చర్చలు, నిర్ణయం తీసుకోవడం వంటి ప్రక్రియలపై ప్రాథమిక అవగాహన కల్పించడం, సమాజం పట్ల భాధ్యత పాఠశాల లేదా గ్రామంలోని పిల్లలకు సంబంధించిన సమస్యలను గుర్తించి, అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడం, పిల్లలలో ఆత్మవిశ్వాసం పెంపొందించే విధంగా తమ అభిప్రాయాలను నిర్భయంగా వ్యక్తపరిచేలా వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచడం ఈ బాలల పార్లమెంట్ గ్రూప్ ద్వారా జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ఎన్.నాగమణి ఏ.పి.జె.అబ్దుల్ కలాం బాలల పార్లమెంట్ గ్రూప్ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# 3వ డివిజన్‌లో ఘనంగా ఆవిర్భావ దినోత్సవం






**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు నగరంలోని 3వ డివిజన్లో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం ఆ పార్టీ డివిజన్ ఇంచార్జ్ బత్తల శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనసేన నెల్లూరు నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్ బాబు హాజరయ్యారు. జెంజి కిడ్స్, వీర మహిళలు జనసేన జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుజయ్ బాబు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసే దిశగా జనసైనికులు అందరూ కలిసికట్టుగా పని చేద్దామని పిలుపునిచ్చారు. ఈసారి వాడవాడలా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో 9వ డివిజన్ శ్రీకాంత్, 13వ డివిజన్ పేనేటి శ్రీకాంత్, 2వ డివిజన్ వంగల్లు శ్రీనివాసులు, 14 డివిజన్ అజయ్ బాబు, లోకేష్, కోటేశ్వరరావు, వెంకటేష్, ప్రదీప్, రాము, లక్ష్మి, శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం, వెంకటేష్, ఉదయ్, పార్థ, జనసేన జిల్లా కార్యదర్శి షేక్ ఆలియా, సైనికులు తదితరులు పాల్గొన్నారు.

# గృహ అవసరాలకు గ్యాస్ కొరత లేదు : కలెక్టర్ మహేష్ కుమార్

## - ముందస్తు గ్యాస్ బుకింగ్ వద్దు - బుకింగ్‌కు బుకింగ్‌కు మధ్య 25 రోజుల సమయం ఉండాలి




**అమలాపురం, (రాజధాని వార్తలు):** ఇరాన్–ఇజ్రాయిల్ యుద్ధం నేపథ్యంలో ప్రభుత్వం నిర్దేశించిన ప్రాధాన్యతా రంగాలకు మాత్రమే ఎల్ పిజి నిరంతరాయంగా సరఫరా చేయాలని ఇతర రంగాలకు మళ్లింపును నిలుపుదల చేయాలని గ్యాస్ డీలర్లను జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదేశించారు. అమలాపురం కలెక్టరేట్‌లో శనివారం జిల్లాలోని 25 గ్యాస్ డీలర్లతో ఆయన సమావేశం నిర్వహించి గృహ వినియోగదారులకు గ్యాస్ కొరత లేకుండా ప్రభుత్వ ఆదేశాలను పాటించాలని ఆదేశించారు. ఎల్ పీ జి గ్యాస్ డీలర్లు గృహ వినియోగదారులకు సరఫరాలో కీలక భూమిక పోషించాలన్నారు. ప్రస్తుతం ఉన్న ఎల్ పీ జి సరఫరా పరిస్థితిపై మీరంతా ప్రభుత్వానికి సహకరించాలని కలెక్టర్ డీలర్లను కోరారు. దేశీయ ఎల్పిజికి కొరత లేదని స్పష్టం చేశారు. అన్ని డిపార్ట్‌మెంట్ల అధికారులు తమ యూనిట్ల ద్వారా విస్తృత ప్రచారం చేస్తూ ప్రజలు అవసరానికి మించి ముందస్తు బుకింగ్‌లకు పాల్పడవద్దని సూచించాలన్నారు. ఇటువంటి ముందస్తు బుకింగ్‌లు కృత్రిమ కొరతకు దారి తీస్తుందన్నారు. గృహ అవసరాలకు కొరత లేదని ముందస్తు బుకింగ్‌లను నివారించాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం గృహ రంగానికి ఎల్పిజి గ్యాస్ నిరంతరాయంగా సరఫరా చేయడానికి కట్టుబడి ఉందన్నారు. జిల్లా సంక్షేమ శాఖల హెచ్‌ఓడీలకు ఎల్‌పిజి నిరంతరాయంగా సరఫరా చేయబడుతుందని భరోసానిచ్చారు. సంక్షేమ శాఖలు డిఎస్‌ఓతో సమన్వయం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలలో మిడ్–డే–మీల్ పథకాలు, అంగన్వాడీ పథకాలకు ఎల్పిజి సిలిండర్ల నిరంతర సరఫరా జరుగుతుందన్నారు. డీఈవో, పిడి, ఐ సి డి ఎస్, డీఎస్‌ఓలతో సమన్వయం చేసుకోవాలన్నారు. ఆరోగ్య సంరక్షణ రంగానికి సరఫరాలు కొనసాగుతాయన్నారు. డీఎంహెచ్ ఓ, డి సిహెచ్ఎస్ ఆరోగ్యశ్రీ సమన్వయకర్త అన్ని ఆసుపత్రులు సంబంధిత సంస్థలకు సందేశం వెళ్లాలన్నారు. కలెక్టరేట్‌లో 9441692275 ఫోన్ నంబర్‌తో జిల్లా స్థాయి కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసామన్నారు. ఈ కంట్రోల్ రూమ్ ఉదయం 08:00 గంటల నుండి రాత్రి 08:00 గంటల వరకు పనిచేస్తుందన్నారు. వినియోగదారులు ఈ నంబర్‌కు కాల్ చేసి ఏవైనా సమస్యలు ఉంటే తెలియజేయవచ్చునన్నారు. సేల్స్ అధికారులు వారంలో రెండు రోజులు జిల్లాలో పర్యటించి ఎల్పిజి ఏజెన్సీలను విస్తృతంగా తనిఖీ చేసి ఉల్లంఘనను గమనించిన చోట చర్యలు తీసుకోవాలన్నారు. వినియోగదారులకు నిరంతర సరఫరాను నిర్ధారించడానికి భయపడకుండా బల్క్ సందేశాలు పంపబడతాయన్నారు. అధికారులతో కూడిన ఎల్పిజి మానిటరింగ్ టీం వాట్సాప్ గ్రూప్‌ను రూపొందించి ఎప్పటికప్పుడు ఫోటోలతో కూడిన సమాచారం తెలియజేయాలన్నారు. మండల స్థాయిలో తహశీల్దార్లు కీలక పాత్ర పోషించాలని మండల స్థాయిలో ఒక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసి ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా సమాచారాన్ని కంట్రోల్ రూమ్ నంబర్‌కు తెలపాలన్నారు. హోటళ్ళు, రెస్టారెంట్లు, రిసార్ట్‌లు, పెద్ద క్యాటరింగ్ సంస్థలకు రోజువారీ తనిఖీలు నిర్వహించాలన్నారు. డొమెస్టిక్ సిలిండర్లు వాడుతు న్నట్లు గమనించినట్లయితే వాటిని స్వాధీనం చేసుకుని 6ఏ కేసులు నమోదు చేయాలన్నారు. గృహ ఎల్పిజి సిలిండర్లను వాణిజ్య రంగానికి మళ్లించడం ఖచ్చితంగా నిషేధించబడిందన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఎల్పిజి డీలర్లు ఆన్‌లైన్ బుకింగ్ కస్టమర్లకు మాత్రమే ఓటిపి ద్వారా డెలివరీ సరఫరా చేయాలని అన్నారు. ప్రజల భయాందోళనలను నివారించడానికి పట్టణ, గ్రామీణ వినియోగదారులకు 2 బుకింగ్‌ల మధ్య 25 రోజుల పరిమితి ఉందన్నారు. జిల్లా ఎస్పీ రాహుల్ మీనా మాట్లాడుతూ గ్యాస్ సక్రమంగా పంపిణీ జరిగేందుకు పోలీస్ శాఖ తనవంతు సహకారం అందిస్తుందన్నారు.

# కోవూరు బాలికల పాఠశాలలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆకస్మిక తనిఖీ

## - విద్యార్థులతో కలసి సహపంక్తి భోజనం - మధ్యాహ్న భోజన రుచి, శుచి మరియు నాణ్యత విషయంలో రాజీ పడవద్దు - ప్రతి పాఠశాలలో డైనింగ్ హాల్స్ నిర్మాణం మరియు మౌలిక సదుపాయాల కల్పనకు కృషి




**నెల్లూరు, (రాజధాని వార్తలు):** ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి శనివారం కోవూరులోని బాలికల ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని వసతులు మరియు మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును ఆమె స్వయంగా పరిశీలించారు. విద్యార్థినులు ఆరుబయట కూర్చుని భోజనం చేయడంచూసిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి త్వరలోనే పాఠశాల ఆవరణలో అత్యాధునిక డైనింగ్ హాల్ నిర్మించాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థినులు గౌరవప్రదంగా కూర్చుని భోజనం చేసేలా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆమె హామీ ఇచ్చారు. భోజన నాణ్యతను పరీక్షించేందుకు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి స్వయంగా విద్యార్థినుల మధ్య కూర్చుని వారితో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.

వంటకాల రుచి, పరిశుభ్రతపై సంతృప్తి వ్యక్తం చేస్తూనే, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని నిర్వాహకులను హెచ్చరించారు. ప్రభుత్వ పాఠశాలలో కనీస వసతుల కల్పనకృషి చేస్తానని ఈ సందర్భంగా ఆమె హామీ ఇచ్చారు.

# గ్యాస్ ఏజెన్సీలలో తహసిల్దార్ తనిఖీలు

**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** పెద్దాపురం పట్టణంలో వంటగ్యాస్ నిలవాలపై తహసిల్దార్ సిహెచ్ వెంకటలక్ష్మి శనివారం గ్యాస్ ఏజెన్సీలను తనిఖీ చేశారు. పట్టణ పరిధిలో ఉన్న అన్ని గ్యాస్ ఏజెన్సీలను ఆమె సందర్శించి వారి వద్ద ఉన్న వంట గ్యాస్ నిల్వలను పరిశీలించారు. గ్యాస్ వినియోగానికి సంబంధించి రికార్డులను పరిశీలించారు. ఏజెన్సీల హెడ్ క్వార్టర్లలో ఉన్న గ్యాస్ నిల్వల స్టేటస్‌లో అడిగి తెలుసుకున్నారు. ఉన్న గ్యాస్ సిలిండర్లను ప్రజలకు అందించే విషయంలో బుకింగ్ చేసుకున్న వారికి ప్రాధాన్యత క్రమంలో గ్యాస్ సిలిండర్లు అందించాలని, ఈ విషయంలో వినియోగదారులను ఏమాత్రం ఇబ్బంది పరుచకూడదని ఏజెన్సీ యాజమాన్లను ఆమె ఆదేశించారు. గ్యాస్ డెలివరీకి అధిక ధరలు వసూలు చేస్తున్నారని వస్తున్న వార్తలు నిజం కాకుండా ఉండేందుకు ఏజె న్సీలు జాగ్రత్త వహించాలని ఆమె హెచ్చరించారు.

అలాగే వినియోగదారులు గ్యాస్ లభ్యత విషయంలో ఆందోళన చెందవద్దన్నారు. ప్రస్తుత ఇంటిలో ఉన్న గ్యాస్‌ను పొదుపుగా వాడుకుంటూ ఇబ్బంది ఉంటే గ్యాస్ ఏజెన్సీ సిబ్బందితో మాట్లాడి అవసరాన్ని బట్టి గ్యాస్‌ను పొందవచ్చునన్నారు. ఈ తనిఖీల్లో వీఆర్వోలు రెవెన్యూ సిబ్బంది గ్యాస్ ఏజెన్సీ యాజమాన్యం పాల్గొన్నారు.

# జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేస్తాం : ఉయ్యాల ప్రవీణ్




**నాయుడుపేట, (రాజధాని వార్తలు):** సూళ్లూరుపేట నియోజకవర్గంలో జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్, నాయుడుపేట ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ అన్నారు. జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం సం దర్భంగా నాయుడుపేటలోని సూళ్లూరుపేట నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయం ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఉయ్యాల ప్రవీణ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయం వద్ద ఆయన జనసేన పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో జనసేన పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గం మాట్లాడుతూ జనసేన పార్టీ వ్యవస్థాపకులు, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తు కొరకు జనసేన పార్టీని స్థాపించి 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సూళ్లూరుపేట నియోజకవర్గ జనసేన నాయకులు, వీరమహిళలు, జనసైనికుల జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జనసేనపార్టీ నాయకు లతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. పార్టీ స్థాపించిన నాటి నుండి నేటి వరకు పవన్ కళ్యాణ్ వెంట నడుస్తూ నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేసిన జన సైనికులందరికి ఉయ్యాల ప్రవీణ్ కృతజ్ఞతలు తెలియజేశారు. తనపై నమ్మకం ఉంచి నియోజకవర్గ బాధ్యతలు అప్పజెప్పి, నాయుడుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే కర్తవ్యంగా పనిచేస్తామని తెలిపారు. ఎన్నో అవమానాలు, కష్టాలు, ఓటమిని ఎదుర్కొని పవన్ కళ్యాణ్ పార్టీని నిలబెట్టి నేడు కూటమిలో మనల్ని అధికారంలో భాగస్వాములు చేశారని అన్నారు. పార్టీ విలువలకు ఎవరు భంగం కలిగించకూడదని ఉయ్యాల ప్రవీణ్ జనసైనికులని కోరారు. ఈ సమావేశం అనంతరం జనసేన పార్టీ సీనియర్ నాయకులు అట్ల కృష్ణరావు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు వీర మహిళలు పాల్గొన్నారు.

# RAJADHANI CLASSIFIEDS Ad. Call
## 9440662699, rajadhanivartalu.com

### EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

### HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యంఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

### MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

### REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

### NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానసందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ చి.రమేష్, మంగళగిరి 0863-999999

### RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

### COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎ్రష్టానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699


# అట్రాసిటీ చట్టం బీసీలకు రక్ష

**(రాజధాని వార్తలు):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బీసీలపై జరిగే దాడులు, బహిష్కరణలు, వేధింపుల్ని అరికట్టేందుకు త్వరలో రక్షణ కవచంలాంటి చట్టం రానుంది. గత శాసనసభ ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చే దిశగా కూటమి ప్రభుత్వం ఈ చట్టాన్ని తీసుకు వస్తోంది. గత వైసీపీ పాలనలో బీసీలపై కుల వివక్షతతో కూడిన దాడులు ఎన్నో జరిగాయి.రేపల్లెలో అమర్నాథ్ గౌడ్ అనే పిల్లవాడి దగ్గర నుంచి ప్రొద్దుటూరులో నందం సుబ్బయ్య అనే నేత వరకూ అనేక మందిని దారుణంగా చంపేశారు. అదే సమయంలో వందల కుటుంబాల ఆస్తులు లాక్కున్నారు. కుమ్మరి, రజక, శెట్టిబలిజ, నాయి బ్రాహ్మణులు వంటి బీసీ కులాల మీద ఆధిపత్య కులాల దాడులు జరిగినప్పటికీ వారికి ప్రత్యేక చట్టాలు లేక పోవడం వల్లే నిందితులు సులభంగా తప్పించుకోగలిగారు. కులవివక్ష ఆధీపత్య పోరుకు అడ్డుకట్ట వేయాలంటే ప్రత్యేక చట్టం అవసరమనే భావన బస్సు యాత్ర సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి, యువగళ పాదయాత్ర సమయంలో మంత్రి నారా లోకేష్ లకు కలిగింది. బీసీలు నేటికీ సామాజికంగా రాజకీయంగా అణచివేతకు గురవుతున్నారనే విషయాన్ని వారు పసిగట్టారు. 21 శతాబ్ధంలోను కులం పేరుతో దూషించడం సామూహిక బహిష్కరణలు చేయడం, వృత్తి పనులను హేళన చేయడం ఆగకపోవడం చంద్రబాబు నాయుడు, లోకేష్‌లను తీవ్రంగా కలచి వేసింది. ఎస్సీ, ఎస్టీలకు అట్రాసిటీ చట్టం రక్షణ కవచంలా ఉన్నప్పటికీ జనాభాలో మెజారిటీగా ఉన్న బీసిలకు రక్షణ చట్టం తీసుకు రావాలన్న నిర్ణయానికి చంద్రబాబు, లోకేష్‌లు వచ్చారు. బీసీలను ఆదుకోవాలని నిర్ణయించి.. బీసీ డిక్లరేషన్ సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ ప్రకటించారు. బీసీ డిక్లరేషన్ కనుగుణంగా ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చారు. అంతే అధికారంలోకి వచ్చిన మరుక్షణం నుంచి అటు చంద్రబాబు ఇటు లోకేష్ లుబీసిల రక్షణ కోసం చట్టం తీసుకువచ్చే దానిపైనే దృష్టి కేంద్రీకరించరనడానికి ఆత్మగౌరవ రక్షణ చట్టం ముసాయిదానే అందుకు సాక్ష్యం. బీసీ వర్గాల పట్ల వారికున్న చిత్తశుద్ధి అంకితభావానికి ఇదే ప్రత్యేక నిదర్శనం. ఈ చట్టం అమల్లోకి వస్తే, బీసీలపై జరిగే అన్యాయాలకు అడ్డుకట్ట పడుతుంది. ఈ చట్టం ప్రకారం, బీసీలపై ఎవరైనా సామాజిక బహిష్కరణ, దూషణలు, దాడులు, వేధింపులు వంటి అఘాయిత్యాలకు పాల్పడితే, వారికి కఠిన శిక్షలు తప్పవు. మొదటిసారి నేరం చేస్తే 6 నెలల నుంచి 5 ఏళ్ల వరకు జైలు శిక్ష, జరిమానా పడుతుంది. మళ్లీ అదే నేరం చేస్తే, శిక్ష మరింత పెరుగుతుంది. కనీసం ఏడాది నుంచి రెండేళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉంది. న్యాయస్థానం ఈ శిక్షను ఇంకా పెంచవచ్చు. ముఖ్యంగా బీసీలపై వేధింపులకు సంబంధించిన కేసుల్లో ముందస్తు బెయిల్ పొందే అవకాశం ఉండదు. ఈ కొత్త చట్టం ప్రకారం, బీసీలపై



జరిగే అత్యాచార కేసుల విచారణకు ప్రతి జిల్లాలో ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేయనున్నారు. అవసరమైతే, సెషన్స్ కోర్టులనే ప్రత్యేక న్యాయస్థానాలుగా నియమించే అవకాశం ఉంది. ఈ చట్టం ముఖ్య ఉద్దేశ్యం కేసుల పరిష్కార సమయాన్ని తగ్గించడం. ఛార్జిషీట్ దాఖలు చేసినప్పటి నుండి రెండు నెలల్లోనే కేసును పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రత్యేక కోర్టులో తీర్పు సంతృప్తికరంగా లేదని ఎవరైనా భావిస్తే, వారికి హైకోర్టును ఆశ్రయించే అవకాశం కల్పించారు. తీర్పు వెలువడిన 90 రోజుల్లోపు హైకోర్టులో అప్పీల్ చేసుకోవచ్చు. గరిష్టంగా 180 రోజుల వరకు ఈ గడువును పొడిగించే అవకాశం కూడా ఉంది. ఈ ప్రత్యేక కోర్టులలో కేసుల విచారణ చేపట్టడానికి ఏడేళ్ల అనుభవం కలిగిన న్యాయవాదులను నియమిస్తారు. ఇది కేసుల నిర్వహణలో నైపుణ్యాన్ని పెంచుతుంది. పౌరహక్కుల చట్టం-1955లోని సెక్షన్ 10 ఏ ప్రకారం.. అల్లర్లు జరిగే ఉన్న ప్రాంతాలను గుర్తించి, అధికారులు ముందస్తు చర్యలు చేపట్టవచ్చు. అంతేకాకుండా, సమూహంగా జరిమానాలు విధించే అధికారం కూడా వారికి ఉంటుంది. ఈ చట్టం ఇతర చట్టాల కంటే ఎక్కువ ప్రాధాన్యతను కలిగి ఉంటుంది. మంచి ఉద్దేశంతో అధికారులు తీసుకునే ఏ చర్యకైనా చట్టపరమైన రక్షణ ఉంటుంది. ఒకవేళ ఫిర్యాదులను స్వీకరించడంలో నిర్లక్ష్యం చేస్తే, సంబంధిత అధికారులకు జైలు శిక్ష పడే అవకాశం ఉంది. ముఖ్యంగా, బీసీ (బలహీన వర్గాల) వ్యక్తులపై అభియోగాలు వచ్చినప్పుడు, వారికి మరణశిక్ష లేదా జీవిత ఖైదు పడేలా ఉద్దేశపూర్వకంగా తప్పుడు సాక్ష్యాలను సృష్టించిన వారికి కఠిన శిక్షలు ఉంటాయి. అలాంటి వారికి జీవిత ఖైదుతో పాటు జరిమానా కూడా విధిస్తారు. బీసీలపై జరిగే నేరాలకు సంబంధించి ఫిర్యాదులను నమోదు చేయడం, ఎఫ్ఐఆర్‌లను అందించడం, 60 రోజుల్లో ఛార్జిషీట్‌ను దాఖలు చేయడం వంటి ప్రక్రియల్లో ప్రభుత్వ ఉద్యోగులు ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేస్తే, వారికి కనీసం 6 నెలల నుంచి గరిష్ఠంగా ఏడాది పాటు జైలు శిక్షతో పాటు జరిమానా విధించేలా కొత్త ముసాయిదా చట్టంలో స్పష్టంగా పేర్కొన్నారు. ఈ చట్టం ద్వారా సాక్షులకు ప్రభుత్వ రక్షణ కూడా కల్పిస్తారు. బీసీలపై దాడులు, ఎట్రాసిటీ కేసుల్లో బాధితులకు, సాక్షులకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో అండగా ఉంటుంది. వారికి భద్రత కల్పించడమే కాకుండా, కేసు విచారణ జరిగే సమయంలో అయ్యే ప్రయాణ ఖర్చులు, తినడానికి అయ్యే ఖర్చులు కూడా ప్రభుత్వమే భరిస్తుంది. అంతేకాకుండా, వారి జీవితాన్ని తిరిగి చక్కదిద్దడానికి అవసరమైన సామాజిక, ఆర్థిక సహాయాన్ని కూడా అందిస్తుంది. బాధితులకు ప్రభుత్వం అందిస్తున్న సహాయం గురించి కోర్టుకు ఎప్పటికప్పుడు నివేదిక ఇవ్వాలి. ప్రభుత్వం ఇచ్చే భరోసా, కల్పించే రక్షణ సరిపోతుందా లేదా అని కోర్టు ఎప్పటికప్పుడు సమీక్షిస్తుంది. అవసరమైతే, కోర్టు తగిన ఆదేశాలు జారీ చేస్తుంది. ఎట్రాసిటీ అంటే ఏమిటో కూడా ఈ సమాచారం వివరిస్తుంది. బీసీలను కులం పేరుతో బహిరంగంగా లేదా ఇతరుల ముందు అవమానించడం, భయపెట్టడం, వారిని తక్కువ చేసి మాట్లాడటం వంటివి ఎట్రాసిటీ చట్టం కింద నేరాలుగా పరిగణిస్తారు. ఉద్దేశపూర్వకంగా అవమానించేలా మాట్లాడినా, సంకేతాలు వాడినా అది నేరమే. బహిష్కరణ, ప్రజాసేవల్లో వివక్ష, అక్రమ గెంటివేత, లైంగిక వేధింపులు, దాడులు వంటివి ఎట్రాసిటీ కిందకు వస్తాయి. సమూహ జరిమానా విధించే అధికారం పౌరహక్కుల చట్టం-1955లోని సెక్షన్ 10ఏ ప్రకారం ఉంటుంది. అఘాయిత్యాలకు అవకాశం ఉండే ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు తీసుకుంటారు. ఈ చట్టానికి విరుద్ధమైన ఇతర చట్టాలపై ఇది పై చేయి సాధిస్తుంది. సదుద్దేశంతో చేసే చర్యలకు రక్షణ సైతం ఉంటుంది.

**ఫిర్యాదులు స్వీకరించకుంటే జైలే :-**

బీసీ వ్యక్తులపై అభియోగాలు వచ్చినప్పుడు, ఆ వ్యక్తికి మరణ దండన లేదా జీవిత ఖైదు శిక్ష పడేలా ఉద్దేశపూర్వకంగా తప్పుడు సాక్ష్యం సృష్టించిన వారికి జీవిత ఖైదుతో పాటు జరిమానా విధిస్తారు. బీసీలపై నేరాలకు సంబంధించి ఫిర్యాదుల నమోదు చేశారు. ఆ తర్వాత ఎఫ్ఐఆర్ కూడా అందజేస్తారు. కేవలం 60 రోజుల్లో ఛార్జిషీట్ దాఖలు, విచారణ ప్రక్రియలో ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేసిన ఏ ప్రభుత్వ ఉద్యోగికైనా కనీసం 6 నెలల నుంచి గరిష్ఠంగా సంవత్సరం పాటు జైలు శిక్ష, జరిమానా విధించేలా ముసాయిదా చట్టంలో పొందుపరిచారు.

**సాక్షులకు ప్రభుత్వమే రక్షణగా:**

బీసీలపై దాడులు, ఎట్రాసిటీ కేసుల విచారణ సందర్భంగా బాధితులకు, సాక్షులకు ప్రభుత్వమే రక్షణ కల్పిస్తుంది. దర్యాప్తు, విచారణ, ట్రయల్ సమయంలో ప్రయాణ, పోషణ ఖర్చులు కూడా అందిస్తుంది. అదే విధంగా వారికి సామాజిక, ఆర్థిక పునరావాసం కల్పిస్తుంది. బాధితులకు ఏ విధంగా అండగా ఉంటున్నదీ ఎప్పటికప్పుడు న్యాయస్థానానికి ప్రభుత్వం తెలియజేయాల్సి ఉంటుంది. ప్రభుత్వం ఇస్తున్న రక్షణ, భరోసా సరిపోతుందో లేదో కోర్టు కాలానుగుణంగా సమీక్షిస్తుంది. దీనికి తగిన విధంగా ఉత్తర్వులు సైతం జారీ చేస్తుంది.

**ఎట్రాసిటీ కిందకు వచ్చేవి ఏంటేంటే?**

భయపెట్టడం, బహిరంగంగా అవమానించడం లేదా ఇతరుల సమక్షంలో బీసీలను కులం పేరుతో అవమానకర పదాలు లేదా సంకేతాలతో ఉద్దేశపూర్వకంగా అవమానించడం, తక్కువ చేయడం,ఆర్థిక వ్యవహారాలు, వ్యాపారాలు నిరాకరించడం, ఉపాధి లేదా సేవలకు నిరాకరించడం, సామాజిక బహిష్కరణకు గురి చేయడం. విద్య, ఆరోగ్యం, ప్రజా వనరులు, గృహవసతి కల్పనకు, ప్రభుత్వ ఉద్యోగాలకు కులం ఆధారంగా నిరాకరించడం. చట్టబద్ధ అధికారం లేదా పరిహారం లేకుండా నివాసం లేదా భూమి నుంచి బలవంతంగా తొలగించడం. ప్రభుత్వ సేవలు లేదా పథకాలు అందకుండా అడ్డుకోవడం. దాడి చేయడం లేదా శారీరక గాయం కలిగించడం. మహిళలపై లైంగిక వేధింపులు లేదా దాడులకు పాల్పడటం. హాని చేయాలనే ఉద్దేశంతో తప్పుడు కేసులు పెట్టడం. కులం ఆధారంగా నివాస విభజనను అమలు చేయడం, భూమి, పంటలు, పశువులు తదితరాలను ఆక్రమించడం, నివాసం, జీవనోపాధి, పంటలు దెబ్బతీయడం, మత, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొననీయకపోవడం. రహదారులు, బావులు, ఘాట్లు, శ్మశానాలు, ఆలయాలు వంటి ప్రదేశాల వినియోగాన్ని నిరోధించడం, అక్కడికి ప్రవేశాన్ని అడ్డుకోవడం వంటి చర్యలకు పాల్పడేవారిని ఈ చట్టం కఠినంగా శిక్షిస్తుంది.

**చట్టానికి తుది మెరుగులు :**

ఇక బీసీ రక్షణ చట్టానికి తుది రూపు ఇవ్వడానికి రంగం సిద్ధమైంది. ఇక ఇప్పటికే బీసీ చట్టం ముసాయిదా కూడా కూటమి ప్రభుత్వం సిద్ధం చేసింది. ఏపీలో ఉన్న 138 కులాలకు చెందిన బీసీల ధన, మాన, ప్రాణాలకు భరోసా కల్పించేలా బీసీ రక్షణ చట్టాన్ని పటిష్టంగా రూపొందించారు. ఈ చట్టం ప్రకారం 15 రకాల వేధింపులకు శిక్షలు రూపొందిస్తున్నారు. ఏపీలో అమలు చేయబోయే బీసీ రక్షణ చట్టం దేశంలోనే తొలిసారి అవుతుంది. ఈ చట్టంతో బీసీలపై దాడులు చేసే వారి గుండెల్లో రైళ్ళు పరిగెత్తిస్తుందనడంలో సందేహం లేదు.

**వాసంశెట్టి సుభాష్**
కార్మిక శాఖమంత్రి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan